www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 14 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 77 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రూ. 4 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై సానుకూలత, ప్రధాన కంపెనీల షేర్లలో కొనుగోళ్ల కారణంగా దేశీయ ఈక్విటీ మార్కెట్లు వరుసగా మూడవ సెషన్‌లో లాభాలను కొనసాగిం చాయి. ముఖ్యంగా త్వరలో వాణిజ్య ఒప్పందం జరుగుతుందని, భారత్‌పై సుంకాలు తగ్గిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన మార్కెట్ల సెంటిమెంట్‌ను పెంచాయి. మరోవైపు బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ అధికారాన్ని సొంతం చేసుకుంటుందనే సంకేతాలు మరింత ఊతమిచాయి. ఈ క్రమంలోనే కీలక ఐటీ, ఆటో రంగాల షేర్లు పుంజుకోవడంతో ఇన్వెస్టర్ల సంపద రూ. 4 లక్షల కోట్లకు పైగా పెరిగింది. తద్వారా లిస్టెడ్ కంపెనీల సంపదగా పరిగణించే బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.469 లక్షల కోట్ల నుంచి రూ.473 లక్షల కోట్లకు పెరిగింది.



## ఎర్రకోట పేలుడు ఉగ్రచర్యే..

- అధికారికంగా ప్రకటించిన కేంద్రం
- దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన జైషే మహ్మద్ ఉగ్రసంస్థ ప్రమేయం
- అరెస్టయిన డాక్టర్ల ఫోన్లలో పాక్ హ్యాండ్లర్లతో టెలిగ్రామ్ చాట్స్
- ఫరీదాబాద్ మాడ్యూల్ పట్టుబడటంతోనే పేలుడు జరిగిందన్న అనుమానాలు
- అరెస్టయిన డాక్టర్లు టర్కీలో పర్యటించినట్లు నిర్ధారించిన అధికారులు

# చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే



### ప్రపంచ పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానం హైదరాబాద్'

### హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రాధాన్యం

- యూఎస్ఐఎస్‌పీఎఫ్ వార్షిక సమ్మిట్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- యూఎస్ఐఎస్‌పీఎఫ్ వార్షిక సమ్మిట్‌లో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ప్రదర్శన
- ముఖ్యమంత్రి విజన్‌పై ప్రశంసలు కురిపించిన టెక్ దిగ్గజాలు
- ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్ అత్యుత్తమ గమ్యస్థానం

ఢిల్లీ

అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు–భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా - మిగతా3లో



## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు

- ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూడొద్దన్న ఒమర్ అబ్దుల్లా
- ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో కశ్మీర్ ప్రజలపై వివక్ష వద్దని సూచన
- అమాయకులను చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని వ్యాఖ్య

## భారత్‌తో యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం



- ఢిల్లీలో పేలుడు వేళ పాక్ మంత్రి సంచలన ప్రకటన
- తూర్పు సరిహద్దులోని భారత్ పశ్చిమ సరిహద్దుల్లో తాలిబన్లతో రెండు వైపులా యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాం
- మేము రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నాం
- ఈ యుద్ధంలో అల్లా మాకు అన్ని విధాలుగా సాయం చేస్తాడు


## భారీ మెజార్టీలో కాంగ్రెస్ గెలుస్తుంది



- జూబ్లీహిల్స్ ఫలితం.. మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- 'జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు పక్కా ఖాయమైంది.
- ఉప ఎన్నికలో 20వేల మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుంది.

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి ఫలితాలు రేపు(శుక్రవారం) వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికలో గెలుపుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. భారీ మెజార్టీలో కాంగ్రెస్ గెలుస్తుందని జోస్యం చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తాజాగా మాట్లాడుతూ.. 'జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు పక్కా ఖాయమైంది. ఫలితాల కోసం రేపటి వరకు ఎదురుచూడాల్సిన అవసరం లేదు. ఉప ఎన్నికలో 20వేల మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుంది. పోలైన ఓట్లలో 70 శాతం ఓట్లు కాంగ్రెస్‌కే పడ్డాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా 90 శాతం స్థానాల్లో విజయం - మిగతా3లో




## శబరిమల, ఎరుమేలిలో.. రసాయనాల కుంకుమపై నిషేధం

## నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలను లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం



- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం
- ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని అధికారులకు ఆదేశం
- కొత్త కాలనీలకు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలని సూచన

హైదరాబాద్

నష్టాల్లో ఉన్న డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలకు రూట్‌లు పెంచే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. కారుణ్య - మిగతా3లో



## వచ్చే ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎన్నికలు

- ఆ సమయంలోనే ప్రజాభిప్రాయ సేకరణ
- వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో సాధారణ ఎన్నికలు
- ఎన్నికలతో పాటే 'జూలై చార్టర్'పై రిఫరెండం నిర్వహణ
- మధ్యంతర ప్రభుత్వ పాలకుడు మహమ్మద్ యూనస్ వెల్లడి
- ఖర్చు తగ్గించడంతో పాటు ఎన్నికలను పండుగలా జరుపుతామన్న యూనస్

# జూబ్లీహిల్స్ చిక్కేదెవరికో?



- 42 టేబుళ్లు - 10 రౌండ్లలో లెక్కింపు
- నేడు మధ్యాహ్నానికి జూబ్లీహిల్స్ ఫలితం
- ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్వో కర్ణన్? తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తామన్నారు. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేస్తామని వివరించారు. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించామని, ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామని వెల్లడిం చారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామని ఆర్వో కర్ణన్ తెలిపారు.

- మిగతా3లో

# వచ్చే ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎన్నికలు



బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెరదించే ప్రయత్నంలో భాగంగా మధ్యంతర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. వచ్చే ఏడాది 2025 ఫిబ్రవరి ప్రథమార్ధంలో సాధారణ ఎన్నికలతో పాటే రిఫరెండం కూడా నిర్వహిస్తామని ప్రధాన పాలకుడు మహమ్మద్ యూనస్ గురువారం ప్రకటించారు. ఇస్లామిస్ట్ పార్టీల నుంచి తీవ్ర ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... "సాధారణ ఎన్నికలతో పాటే రిఫరెండం నిర్వహించడం వల్ల సంస్కరణల లక్ష్యాలకు ఎలాంటి ఆటంకం ఉండదు. పైగా, ఇది ఎన్నికల ప్రక్రియను మరింత పండుగ వాతావరణంలో జరిపేందుకు, ఖర్చు తగ్గించేందుకు దోహదపడుతుంది" అని వివరించారు. రిఫరెండం నిర్వహణకు అవసరమైన చట్టాన్ని త్వరలోనే రూపొందిస్తామని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు. 'జూలై చార్టర్'లో ప్రతిపాదించిన రాజ్యాంగ సంస్కరణలపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. అయితే, ఈ ప్రకటన వెనుక ఇస్లామిస్ట్ పార్టీల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతోంది. 'జూలై చార్టర్'కు చట్టబద్ధమైన గుర్తింపు ఇవ్వకుండా ఎన్నికలు జరపడానికి వీల్లేదని ఎనిమిది ఇస్లామిస్ట్ పార్టీలు మంగళ వారమే ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఎన్నికలకు ముందే రిఫరెండం నిర్వహించాలనే తమ డిమాండ్‌ను పునరుద్ఘాటిం చాయి. జమాత్-ఎ-ఇస్లామీ, ఇస్లామీ ఆందోళన్ వంటి పార్టీలు ఇందులో ఉన్నాయి. ఢాకాలోని పల్టన్ కూడలిలో జరిగిన ఓ ర్యాలీలో ఈ పార్టీల నేతలు మాట్లాడుతూ.. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే మహమ్మద్ యూనస్ అధికారిక నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. "జూలై తిరుగుబాటుకు గుర్తింపు ఇవ్వకుండా ఎన్నికలు జరగవు. ఎన్నికలు జరగాలంటే ముందు చట్టబద్ధత కల్పించాలి. లేకపోతే ఆ ఎన్నికలు చట్టవిరుద్ధం అవుతాయి" అని జమాత్ నేత షఫీకుర్ రెహమాన్, ఇస్లామీ ఆందోళన్ నేత సయ్యద్ ముహమ్మద్ రెజాల్ కరీం స్పష్టం చేశారు. ఈ రాజకీయ ఉద్రిక్తతల నడుమ, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) మాత్రం 2026 ఫిబ్రవరిలో ఎన్నికలతో పాటు రిఫరెండం జరపాలని ప్రతిపాదిస్తోంది. మరోవైపు, ఇస్లామిస్ట్ పార్టీలు మాత్రం ఎన్నికలకు ముందే రిఫరెండం జరగాలని పట్టుబడుతున్నాయి. గతంలో షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని గద్దె దించడంలో యూనస్‌కు సహకరించిన పార్టీలే ఇప్పుడు సంస్కరణల విషయంలో ఆయనతో విభేదిస్తుండటంతో బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది.

# ఎర్రకోట పేలుడు ఉగ్రచర్యే..



దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనను కేంద్ర ప్రభుత్వం "ఉగ్రచర్య"గా అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 10వ తేదీన జరిగిన ఈ దుర్ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది.బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ సమావేశం అనంతరం ప్రభుత్వం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. "నవంబర్ 10వ తేదీ సాయంత్రం ఎర్రకోట వద్ద కారు పేలుడు రూపంలో దేశ వ్యతిరేక శక్తులు ఘోరమైన ఉగ్రదాడికి పాల్పడ్డాయి. ఉగ్రవాదంపై దాని అన్ని రూపాల్లోనూ జీరో టాలెరెన్స్ విధానానికే భారత్ కట్టుబడి ఉందని కేబినెట్ పునరుద్ఘాటిస్తోంది" అని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ ఘటనపై ఇప్పటికే యూఏపీఏ, ఉగ్రవాద నిరోధక చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదైంది.వెలుగులోకి జైషే కోణంఈ కేసు దర్యాప్తులో పోలీసులకు కీలక ఆధారాలు లభ్యమవుతున్నాయి. అరెస్టయిన డాక్టర్ల ఫోన్లలోని టెలిగ్రామ్ చాట్ల ద్వారా ఈ ఘటన వెనుక జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. పాకిస్థాన్‌లోని జైషే హ్యాండ్లర్లతో వీరు టెలిగ్రామ్ ద్వారా సంప్రదింపులు జరిపినట్లు ప్రాథమిక విశ్లేషణలో తేలిందని ఓ సీనియర్ అధికారి తెలిపారు.భయంతోనే పేలుడు జరిగిందా?ఇది ప్రణాళిక ప్రకారం జరిగిన దాడా? లేక భయంతో చేసిన పేలుడా? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ఫరీదాబాద్‌లో ఓ ఉగ్రవాద మాడ్యూల్‌ను పోలీసులు పట్టుకున్న తర్వాత, భయంతోనే ఉగ్రవాదులు ఈ పేలుడుకు పాల్పడి ఉండవచ్చని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఫరీదాబాద్‌లో అరెస్టయిన వారికి, ఈ కేసులో అనుమానితుడైన డాక్టర్ ఉమర్‌కు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఉన్నత విద్యావంతులైన డాక్టర్లు, తీవ్రవాద భావజాలంతో ప్రభావితమైన నెట్‌వర్క్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించారు.టర్కీ పర్యటన నిర్ధారణఈ క్రమంలోనే, అనుమానితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనాయీ 2022లో టర్కీ వెళ్లినట్లు అధికారులు ధ్రువీకరించారు. అక్కడ తమ హ్యాండ్లర్లతో వీరు సమావేశమై ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా, అరెస్టయిన డాక్టర్ షాహీన్ షాహిద్ మాజీ భర్త డాక్టర్ జాఫర్ హయత్ మీడియాతో మాట్లాడుతూ... ఆమె జీవితం ఇలా మలుపు తిరుగుతుందని తాను ఎప్పుడూ ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాన్పూర్‌లోని ఓ ఆస్పత్రిలో కంటి వైద్యుడిగా పనిచేస్తున్న ఆయన, తమకు 2003లో వివాహ మైందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. "ఆస్ట్రేలియా లేదా యూరప్ వెళ్దామని షాహీన్ పట్టుబట్టేది, కానీ నేను ఇక్కడే ఉండాలనుకున్నాను. ఓ రోజు ఉన్నట్టుండి ఆమె మమ్మల్ని వదిలి వెళ్లిపోయింది. 2015లో విడాకులు తీసుకు న్నాం, ఆ తర్వాత తిరిగి రాలేదు" అని ఆయన వివరించారు.

## శబరిమల, ఎరుమేలిలో.. రసాయనాల కుంకుమపై నిషేధం: హైకోర్టు

పథనంతిట్ట: హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి కొలువై ఉన్న శబరిమలలో.. ధర్మశాస్తాకు నిలయమైన ఎరుమేలిలో రసాయనాల కుంకుమ విక్రయాలకు కేరళ హైకోర్టు కళ్లెం వేసింది. భక్తుల ఆరోగ్యమే తమకు ముఖ్యమని, కెమికల్స్‌తో తయారైన కుంకుమను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు జస్టిస్ వి.రాజా విజయరాఘవన్, జస్టిస్ కేవీ జయకుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పునిచ్చింది. కేరళ ప్రభుత్వం ఈ విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. ఇటీవల కేరళ ప్రభుత్వం పంపానదిలో సబ్బులు, షాంపూలను నిషేధించింది. అదేవిధంగా రసాయనాలతో తయారైన కుంకుమను ఎరుమేలి, శబరిమలలో విక్రయిం చడానికి వీలు లేదని తేల్చిచెప్పింది. సహజసిద్ధంగా తయారైన కుంకుమ విక్రయాలకు మాత్రమే అనుమతి ఉంటుందంటూ ఉత్తర్వులు జారీ చేసింది. శబరిమల, ఎరుమేలిలో వ్యాపారులకు కుంకుమను సరఫరా చేసే హోల్‌సేల్ వ్యాపారి ఒకరు ఈ ఉత్తర్వులను హైకోర్టులో సవాలు చేశారు. మండల, మకరవిళక్కు సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని, రూ.లక్షలు ఖర్చు చేసి.. కుంకుమ స్టాక్ తెచ్చుకున్నామని, ఇప్పటికిప్పుడు ప్రభుత్వం ఒక్క ఉత్తర్వుతో నిషేధం విధిస్తే తాము నష్టపోతామని వాదించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. తమకు భక్తుల ఆరోగ్యమే ముఖ్యమని, కెమికల్స్‌తో తయారైన కుంకుమను అనుమతించేది లేదని తేల్చిచెప్పింది. కేరళ సర్కారు ఉత్తర్వులను సమర్థించింది. ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు, ప్రభుత్వం తరఫు న్యాయవాదుల వాదనలతో ఏకీభవించింది.

## అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడికి 9 సంస్థలు..
## రూ.7.5 కోట్ల మోసం కేసులో గతంలో జైలుకు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట కారు పేలుడు కేసు దర్యాప్తు అల్ ఫలాహ్ యూనివర్సిటీ చుట్టూ తిరుగుతున్నది. ఈ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు 9 సంస్థలను నిర్వహించాడు. రూ.7.5 కోట్ల మోసం కేసులో అరెస్టైన ఆయన జైలు శిక్ష కూడా అనుభవించాడు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ ట్రస్టీ జావేద్ అహ్మద్ సిద్ధిఖీ ఈ యూనివర్సిటీకి నిధులు సమకూర్చాడు. ఈ నేపథ్యంలో ఈ నిధులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తున్నది. కాగా, మధ్యప్రదేశ్‌కు చెందిన జావేద్ అహ్మద్ సిద్ధిఖీకి విస్తారమైన కార్పొరేట్ నెట్‌వర్క్ ఉన్నది. ఢిల్లీలోని జామియా నగర్‌లో అల్ ఫలాహ్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ఉన్న అల్ ఫలాహ్ హౌస్ చిరునామాతో విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్థిక సేవలు, ఇంధన రంగాలకు చెందిన 9 కంపెనీలున్నాయి. మొదటి కంపెనీ అల్ ఫలాహ్ ఇన్వెస్ట్‌మెంట్ 1992లో ప్రారంభమైంది. అల్ ఫలాహ్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్, అల్ ఫలాహ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఫౌండేషన్, అల్ ఫలాహ్ ఎడ్యుకేషన్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎంజేహెచ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్, టార్బియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థలను సిద్ధిఖీ నిర్వహించాడు. మరోవైపు అల్ ఫలాహ్ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో డబ్బులు డిపాజిట్ చేయడానికి ప్రజలను ప్రోత్సహించే నకిలీ పెట్టుబడి పథకాలను ప్రవేశపెట్టినట్లు జావేద్ అహ్మద్ సిద్ధిఖీ, ఇతరులపై ఆరోపణలు వచ్చాయి. పెట్టుబడులను షేర్లుగా మార్చినట్లుగా నమ్మించేందుకు నకిలీ పత్రాలు సృష్టించారు. సేకరించిన నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించారు. దీంతో రూ.7.5 కోట్ల మోసం కేసులో సిద్ధిఖీ, అనుచరుడు జావేద్ అహ్మద్‌పై



ఢిల్లీలోని న్యూ ఫ్రెండ్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో 2001లో సిద్ధిఖీని పోలీసులు అరెస్ట్ చేశారు. 2003 మార్చిలో ఆయన బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడంతో మూడేళ్లపాటు జైలులో ఉన్నాడు. అయితే మోసపోయిన పెట్టుబడిదారులకు డబ్బు తిరిగి చెల్లించడానికి సిద్ధిఖీ అంగీకరించడంతో 2004 ఫిబ్రవరిలో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా, జావేద్ అహ్మద్ సిద్ధిఖీకి చెందిన 9 సంస్థలు 2019 వరకు పనిచేశాయి. ఆయన అరెస్ట్ తర్వాత కొన్ని మూతపడగా మరికొన్ని సంస్థలు యాక్టివ్‌గా లేవు. అయితే అల్ ఫలాహ్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్ మాత్రమే ఉనికిలో ఉన్నది. 1997లో ఇంజినీరింగ్ కాలేజీగా ప్రారంభమైన ఈ విద్యా సంస్థ ప్రస్తుతం 78 ఎకరాల క్యాంపస్‌గా విస్తరించింది. ఢిల్లీ కారు పేలుడు కేసులో ఈ విద్యా సంస్థ కీలకంగా మారింది. ఫలాహ్ యూనివర్సిటీ ఉద్యోగులైన సయీద్, షకీల్, ఇతరులు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో నాక్ విచారణను కూడా ఈ విద్యా సంస్థ ఎదుర్కొంటోంది.

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు.. ఇద్దరు మృతి, ఐదుగురికి గాయాలు



**లక్నో:** బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఇద్దరు వర్కర్లు మరణించగా ఐదుగురు గాయపడ్డారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం మధ్యాహ్నం బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు జరిగింది. పలు కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించింది. దీంతో స్థానికులు భయాందోళన చెందారు. కాగా, ఫైర్‌క్రాకర్స్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు బాణసంచా తయారీ కర్మాగారానికి లైసెన్స్ ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. అయితే భద్రతా ప్రమాణాల ఉల్లంఘన, కార్యకలాపాల్లో నిర్లక్ష్యం కారణంగా పేలుడు జరిగినట్లు చెప్పారు. యజమాని ఖలీద్‌తో పాటు అతడి సోదరుడు కూడా ఈ పేలుడులో గాయపడినట్లు వివరించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు



ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌కు చెందిన వారిపై, ముఖ్యంగా కశ్మీరీ ముస్లింలపై వివక్ష చూపించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని అన్నారు. గురువారం జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుంది" అని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, అయితే విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాద ఘటనల్లో డాక్టర్లు వంటి చదువుకున్న వారు పట్టుబడటంపై అడిగిన ప్రశ్నకు ఒమర్ బదులిస్తూ, "గతంలో మనం యూనివర్సిటీ ప్రొఫెసర్లను ఇలాంటి కేసుల్లో చూడలేదా? చదువుకున్న వారు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు? వారు కూడా పాల్గొంటున్నారు" అని అన్నారు. అదే సమయంలో, ఈ ఘటనలో భద్రతా వైఫల్యం జరిగిందని ఒమర్ అబ్దుల్లా పరోక్షంగా ఆరోపించారు. "ఈ పేలుడుతో సంబంధం ఉన్న ఓ డాక్టర్‌ను గతంలో ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిసింది. ఆ తర్వాత అతనిపై ఎలాంటి విచారణ జరిపారనే విషయం నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అతనిపై ప్రాసిక్యూషన్ ఎందుకు చేపట్టలేదు?" అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరిస్తున్నామని, ఇకముందు కూడా సహకరిస్తామని ఆయన తెలిపారు.

## భారత్‌తో యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం



పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తమ దేశం రెండు దేశాలతో యుద్ధానికి సిద్ధంగా ఉందంటూ ప్రకటించారు. తూర్పు సరిహద్దులోని భారత్ పశ్చిమ సరిహద్దులో తాలిబన్లతో రెండు వైపులా యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామంటూ ప్రకటించారు. ఓ బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 'మేము రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నాము. తూర్పు (భారతదేశం), పశ్చిమ సరిహద్దు (అఫ్ఘానిస్థాన్) దేశాలను రెండింటినీ ఎదుర్కోవడానికి మేము పూర్తి సన్నద్ధతతో ఉన్నాం. ఈ యుద్ధంలో అల్లా మాకు అన్ని విధాలుగా సాయం చేస్తాడు' అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పేలుడు ఘటన వేళ ఖవాజా వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కాగా,పాక్‌లో రెండు రోజుల క్రితం ఆత్మాహుతి దాడి ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌లోని ఓ కోర్టు ఆవరణలో కారులో బాంబు పేలింది. ఈ ఘటనలో 12 మంది మరణించగా.. 36 మంది గాయపడ్డారు. ఈ ఆత్మాహుతి బాంబు దాడికి తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (%ఉవప్త్రీవవని-వ-ఋశ్రీఆఝిఅ ౹ఋనిఅర్ఘిఅ%) బాధ్యత వహించింది. అయితే, ఈ దాడి విషయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. భారత్‌ను దోషిగా చూపే ప్రయత్నం చేశారు. ఈ దాడి వెనుక న్యూఢిల్లీ మద్దతు గ్రూపుల ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు.

# చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. భారత దేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా ౦1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుంది" అని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల (గ్లోబల్ సౌత్) విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని... హైదరాబాదులో ఆ



ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు.

తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో జరిగిన యూఎస్ఐఎస్‌పీఎఫ్ వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా (బోల్డ్), సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్: జాన్ ఛాంబర్స్, సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే యూఎస్ఐఎస్‌పీఎఫ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం.

# జూబ్లీహిల్స్ చిక్కేదెవరికో?

-మొదటిపేజీ తరువాయి

144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక్కో రౌండుకు 45 నిమిషాలు : బుధవారం ఉదయం అన్ని పార్టీల అభ్యర్థులు స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించారు. ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే అధికారులకు గురువారం తుది విడత శిక్షణ ఉంటుంది. శుక్రవారం వేకువజామున వారంతా స్ట్రాంగ్ రూమునకు చేరుకుంటారు. ఉదయం 5 గంటలకే అభ్యర్థుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి స్ట్రాంగ్ రూమ్ తలుపులు తెరిచి లోపలికి వెళ్తారు. ఈవీఎంలపై ఉండే సీళ్లు, ఇతరత్రా భద్రత ఏర్పాట్లను సరి చూసుకుని అంతా సవ్యంగా ఉందని నిర్ధారించుకున్న తర్వాత ఓట్ల లెక్కింపు కేంద్రానికి వెళ్తారు. ఒక్కో రౌండు ఓట్ల లెక్కింపునకు 45 నిమిషాల సమయం పట్టనుందని అంచనా. మొత్తం ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 3 గంటలకు పూర్తి అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**పోలింగ్ సరళి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోలింగ్ శాతం అతి తక్కువగా నమోదు కావడంతో గెలుపు అవకాశాలు ఉత్కంఠను రేపుతున్నాయి. తక్కువ పోలింగ్ శాతం తమకే అనుకూలమని అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ విశ్లేషిస్తున్నాయి. సర్వేలన్నీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నాయి. సిట్టింగ్ స్థానం తమకే దక్కుతుందని బీఆర్ఎస్ విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఎగ్జిట్? పోల్స్ ప్రకారం చూస్తే కాంగ్రెస్ 6 నుంచి 9 శాతం వరకు ఆధిక్యం వస్తుందని అంచనాలు వేస్తున్నారు.

**ఎక్కడెక్కడ ఎలా :**

ప్రస్తుతం నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,94,631 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు.

విజేతకు సుమారు 50 శాతం అంటే 97 వేల ఓట్లు రావాల్సి ఉంటుంది. ఇది బీజేపీకి పడే ఓట్లపై ఆధారపడి ఉంటాయి. బీజేపీ ఎక్కువ ఓట్లను చీల్చగలిగితే తక్కువ ఓట్లు వచ్చినా విజేతగా నిలుస్తారు.

అలాగే సోమాజిగూడలో 32 వేలు తక్కువగానే ఓట్లు ఉన్నాయి. ఇక్కడ పోలింగ్ శాతం కూడా తక్కువే.

షేక్?పేట, రహ్మత్‌నగర్ డివిజన్లలో ఎక్కువ ఓట్లు అనేవి ఉన్నాయి. 70 వేల చొప్పున 1.40 లక్షల ఓట్లు ఇక్కడే ఉన్నాయి. ఇక్కడ ఆధిక్యం అధికంగా వచ్చినవారికి విజయం దక్కుతుందని విశ్లేషకులు అభిప్రాయం.

ఎర్రగడ్డలో సుమారు 60 వేలు, యూసుఫ్?గూడలో 58 వేలు, వెంగళరావునగర్?లో 54 వేలు, బోరబండలో 50 వేల ఓట్లు అనేవి ఉన్నాయి. ఇక్కడ సగం కంటే తక్కువ పోలింగ్? శాతం నమోదు అయింది.

షేక్?పేట, రహ్మత్‌నగర్‌లలో మైనార్టీ ఓట్లు అధికంగా ఉన్నాయి. ఇక్కడ వారు ఎటువైపు మొగ్గు చూపితే అటువైపు అవకాశాలు అనేవి ఎక్కువగా ఉంటాయని అంచనా.

**కాంగ్రెస్ వ్యూహమే :**

పోల్ మేనేజ్‌మెంట్ సమర్థవంతంగా జరిగిందని కాంగ్రెస్? నేతలు తెలుపుతున్నారు. పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారని ఆ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్వతహాగా జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. ఈ ఉపఎన్నికలో సానుభూతి అంతా ఆ పార్టీకే తోడైంది. అయితే ఇక్కడ బీఆర్ఎస్ అనేది ప్రతిపక్షంలో ఉండటమే బలహీనం. కాంగ్రెస్ అధికారంలో ఉండటం అనేది ఆ పార్టీకి బలంగా మారనుంది. సీఎం రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేకంగా రోజూ సమీక్షలు నిర్వహించారు. ప్రధానంగా డివిజనుకు ఇద్దరేసి చొప్పున మంత్రులను ఇన్ ఛార్జులుగా నియమించారు. ప్రతి 10 పోలింగ్? కేంద్రాలకు ఎమ్మెల్యేను నియమించారు. మొదట సర్వేల ప్రకారం బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉంటే కాంగ్రెస్ అధిక్యానికి పార్టీ వ్యహాలు పన్నినట్లు చెబుతున్నారు. పోలింగ్ శాతం పెరిగితే ప్రభుత్వ వ్యతిరేక ఓటుగా మారేదన్న విశ్లేషణ చేస్తున్నారు. తక్కువ కావడం కూడా తమకే అనుకూలమని కాంగ్రెస్? నేతలు అంటున్నారు.

# రాయదుర్గంలో గజం మూడున్నర లక్షలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ బూమ్ గత కొన్నేళ్లలో భారీగా పెరిగిపోయింది. నగరంలో ఎక్కడ చూసినా గజం లక్షల్లో పలుకుతోంది. ఇక సర్కార్ భూములను విక్రయించేందుకు ప్రభుత్వం నిర్వహించే వేలంలో రికార్డు ధరలు మోగుతున్నాయి. తాజాగా రాయదుర్గంలో చదరపు గజానికి ఏకంగా రూ.3.40 లక్షలు పలికి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. అయితే 8 ఏళ్లలోనే ఆ భూమి ఏకంగా 4 రెట్లు పెరగడం గమనార్హం.తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఇక హైదరాబాద్ , నగర చుట్టు పక్కల జరుగుతున్న అభివృద్ధితో.. రియల్ ఎస్టేట్ రంగం అంచనాలకు మించి రికార్డులు సృష్టిస్తోంది. నగరంలో కీలక ప్రాంతాల్లో భూముల ధరలు చూస్తే.. కళ్లు తిరిగిపోవాల్సిందే. సామాన్యులే కాదు.. ధనవంతులు కూడా కొనలేని రీతిలో భూముల ధరలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూములు కూడా.. హైదరాబాద్‌లో ఉండటంతో.. అది బంగారు బాతులా మారింది. దీంతో రాష్ట్ర ఖజానా నింపేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడూ భూములను విక్రయిస్తూ ఉంటుంది. వేలం ద్వారా ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతుంది.తాజాగా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన వేలంలో రికార్డు ధర పలికింది. హైదరాబాద్ నాలెడ్జ్ సిటీకి మధ్యలో ఉన్న రాయదుర్గం ప్రాంతంలో వేలం నిర్వహించగా.. కళ్లు బైర్లుకమ్మే ధర వచ్చింది. ఒక ఎకరం భూమిని వేలం వేయగా.. ఒక్కో చదరపు గజానికి రూ.3,40,000ల చొప్పున గణనీయమైన ధర పలికి.. అందర్నీ షాక్‌కు గురి చేసింది.ఒక చదరపు గజానికి రూ.3.40 లక్షల రికార్డు స్థాయ ధరతో తాజాగా నిర్వహించిన ఈ వేలం.. గత రికార్డును బద్దలు కొట్టింది. గతంలో 2017లో ఇదే ప్రాంతంలో చదరపు గజం రూ.88 వేలు పలికింది. కానీ గత 8 ఏళ్లలోనే ఆ భూమి ధర



ఆకాశాన్నంటడంతో అంతా అవాక్కయ్యారు. ఈ కొత్త ధర పాత రికార్డు కంటే 4 రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈ 4 రెట్ల ధర కేవలం 8 ఏళ్లలోనే రావడం గమనార్హం. రాయదుర్గం హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో గజం రూ.3.40 లక్షలు పలికినట్లు టీజీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ కె.శశాంక వెల్లడించారు. మొత్తం 4700 గజాల స్థలాన్ని విక్రయించగా.. రూ.159.80 కోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు.ఇక రాయదుర్గం భూమికి ఇంతటి భారీ ధర పలకడానికి పలు కారణాలు ఉన్నాయి. నాలెడ్జ్ సిటీలోని బొటిక్ మిక్స్‌డ్ యూజ్ ప్లాట్‌కు ఉన్న బలమైన డిమాండేనని తెలుస్తోంది. అక్కడ పరిమితంగా, అధిక నాణ్యత గల స్థలాలకు ఎంతటి అపారమైన విలువ లభిస్తుందో ఈ వేలం రుజువు చేసిందని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. అత్యంత ఖరీదైన ఈ వేలం.. హైదరాబాద్ నగరాన్ని అగ్రశ్రేణి పెట్టుబడి గమ్యస్థానంగా మరింత పటిష్టం చేస్తుందని చెబుతున్నారు. అదే సమయంలో ఇది రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సమకూర్చినట్లు తెలిపారు.

## భారీ మెజార్టీలో కాంగ్రెస్ గెలుస్తుంది

-మొదటిపేజీ తరువాయి

సాధిస్తాం' అని ధీమా వ్యక్తం చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ఇదిలా ఉండగా.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(బీఆర్ఎస్) మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. బీఆర్ఎస్ తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, బీజేపీ తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఓటర్లు ఇచ్చే తీర్పుపై ఆసక్తి నెలకొంది. మరోవైపు.. ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో ఓటర్లు కాంగ్రెస్‌కు పట్టం కట్టినట్లు తెలుస్తోంది.

## నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలను లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆరాంఘర్ బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని అన్నారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

# కొత్త రైల్వే లైన్‌కు లైన్ క్లియర్



**మహబూబ్ నగర్ :** మహబూబ్‌నగర్- డోన్ రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలోనే భూసేకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే రైళ్ల రాకపోకలు మెరుగుపడటంతో పాటు సరకు రవాణా సామర్థ్యం పెరిగి, దక్షిణ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది.ప్రయాణికులకు శుభవార్త. మహబూబ్‌నగర్- డోన్ రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ కీలక ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం బుధవారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 20ఏ ప్రకారం.. ఈ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు కోసం భూములు ప్రజా ప్రయోజనాలకు అత్యవసరం అని కేంద్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ నిర్ణయం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో అవసరమైన భూములను సేకరించేందుకు రైల్వే శాఖకు అధికారికంగా మార్గం సుగమమైంది.నోటిఫికేషన్ జారీ అయిన తేదీ నుంచి 30 రోజుల వ్యవధిలోగా భూముల యజమానులు తమ అభ్యంతరాలను రాతపూర్వకంగా సమర్పించవచ్చు. ఈ అభ్యంతరాలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, మహబూబ్‌నగర్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. సమర్పించిన అభ్యంతరాలు, ఇతర వివరాలను అధికారులు పూర్తిగా సమీక్షించిన తర్వాతే భూసేకరణపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా పూర్తి చేయాలని రైల్వే శాఖ ఆదేశించింది.మహబూబ్‌నగర్-డోన్ మార్గం దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన రైల్వే కారిడార్లలో ఒకటి. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతుంది. సింగిల్ లైన్ కావడం వల్ల ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు జాప్యం జరిగేది, ముఖ్యంగా రద్దీ సమయాల్లో రైళ్లు గంటల తరబడి నిలిచిపోయే పరిస్థితి ఉండేది. దక్షిణ మధ్య రైల్వే తెలిపిన వివరాల ప్రకారం.. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు ముఖ్యంగా రెండు ప్రధాన లక్ష్యాలను సాధించడానికి ఏర్పాటు చేస్తున్నారు. డబ్లింగ్ పూర్తయితే ఈ మార్గంలో అదనపు ప్యాసింజర్ రైళ్లను నడపవచ్చు. ప్రస్తుతం ఉన్న రైళ్ల ప్రయాణ సమయం తగ్గుతుంది. వేగంగా, సమయానికి రైళ్లు గమ్యస్థానాలకు చేరుకోగలుగుతాయి. ఈ మార్గం ద్వారా బొగ్గు, సిమెంట్, ఆహార ధాన్యాల వంటి సరకు రవాణా జరుగుతుంది. డబ్లింగ్‌తో సరకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది, తద్వారా స్థానిక పరిశ్రమలకు, వాణిజ్య కార్యకలాపాలకు ఊతం లభిస్తుంది.ఈ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది. మెరుగైన రైలు కనెక్టివిటీ వల్ల ఈ ప్రాంతంలో పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ డబ్లింగ్ పనులు పూర్తయితే.. దక్షిణ భారతం వైపు వెళ్లే రైల్వే నెట్‌వర్క్ మరింత పటిష్టమవుతుందని రైల్వే అధికారులు భావిస్తున్నారు.

# అప్పుడే చలి చంపేస్తోంది

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాబోయే వారం రోజులు ఇదే తరహా చలి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ ఫ్లూ లక్షణాలపై జాగ్రత్త వహించాలని వైద్యారోగ్యశాఖ సూచించింది.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత గణనీయంగా పెరగడంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంది. కొమురం భీం- ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో మంగళవారం రాత్రి అత్యంత కనిష్ఠంగా 10.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. హైదరాబాద్ శేరిలింగంపల్లి హెచ్‌సీయూ ప్రాంతంలో 14.8 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఉదయం పొగమంచు, చలిగాలులు, రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.రాష్ట్రంలో సగటున 4 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పడిపోయాయని తెలిపారు. ఈ నెలలో సగటు ఉష్ణోగ్రతలు 13 నుంచి 17 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందన్నారు. రాబోయే వారం రోజులు ఇదే తరహా చలి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమురం భీం- ఆసిఫాబాద్, నల్గొండ, భద్రాచలం, రామగుండం, రంగారెడ్డి, యాదాద్రి-భువనగిరి, పటాన్‌చెరు, నిజామాబాద్, హైదరాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ శివారు హయత్‌నగర్ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 26 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉన్నా.. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రం అత్యల్పానికి పడిపోతాయన్నారు. చాలా ప్రాంతాల్లో 16 డిగ్రీలకు తగ్గే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ (డీహెచ్) రవీందర్ నాయక్ తెలిపారు. రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని డాక్టర్లను వెంటనే కలవాలన్నారు. గర్భిణులు, ఐదేళ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు లేదా అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాలన్నారు. మరో వారం రోజులు ఇదే తరహా వాతావరణం ఉంటుందన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సామాన్యుడి అస్త్రం

# అధికారులతో కలిసి పాలకుర్తి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని

**సామాన్యుడి అస్త్రం జనగామ :** పాలకుర్తి మండలంలోని ప్రసిద్ధ ప్రాచీన దేవస్థానం శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి దిశగా కీలక చర్యలు చేపడుతున్నట్లు స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.గురువారం నాడు ఆలయాన్ని అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించి అధికారులు, దేవస్థాన ఇఓ విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున భక్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఆలయాన్ని మరోసారి సందర్శించానని,ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీకి తగిన సదుపాయాలతో ఉండేలా ఆధునికీకరణ చర్యలు చేపడతామని,సోమేశ్వర ఆలయాన్ని భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం అని,వారి ఆదేశాల మేరకు అధికారులు ఆలయ ప్రాంగణంలో 5 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేపట్టారని,అదేవిధంగా అఖండ జ్యోతి కొత్త నిర్మాణం, అఖండ జ్యోతికి వెళ్లే మార్గంలో మెట్లు ఏర్పాటు, అలాగే పంచగూళ్ల ఆలయం దగ్గర నుండి గుట్టపైకి ఘాట్ రోడ్ నిర్మాణం, కిచెన్ షెడ్ పెండింగ్ పనులను పూర్తి చేయడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి సోమేశ్వర ఆలయం పాలకుర్తి ప్రజల విశ్వాసానికి ప్రతీకని,భక్తులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వ స్థాయిలో అన్ని ప్రయత్నాలు చేస్తామని,ప్రతి పౌర్ణమి రోజు ఇక్కడ ప్రత్యేకంగా దీపోత్సవాలు,



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అని,ఆలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా పార్కింగ్ స్థలాలు, భక్తుల విశ్రాంతి కేంద్రాలు, త్రాగునీటి సదుపాయాలు, సౌకర్యవంతమైన మార్గాలు, విద్యుత్ వ్యవస్థలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని వారు అధికారులను ఆదేశించారు

# అల్లూరి జిల్లాను కుష్టు రహితంగా తీర్చిదిద్దే దిశగా అధికారుల పునరంకితభావం

**17 నుండి 30 నవంబర్ వరకు ఇంటింటి సర్వే జిల్లా కలెక్టర్ ఏ. దినేష్ కుమార్ ఆదేశాలు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు :** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాను కుష్టు రహిత జిల్లాగా తీర్చిదిద్దే దిశగా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది కృషి ప్రారంభమైంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ. దినేష్ కుమార్ ఐ.ఏ.ఎస్. ఆదేశాల మేరకు నవంబర్ 17 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కుష్టు వ్యాధి గుర్తింపు, నిర్ధారణ, నివారణ చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, "ప్రతి గ్రామం, ప్రతి ఇంటిని చేరేలా సమన్వయంతో పనిచేయాలి. అల్లూరి జిల్లాను కుష్టు రహితంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత" అని కలెక్టర్ తెలిపారు. అనంతరం కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ, "2022 నుండి 2025 మధ్యకాలంలో జిల్లా పరిధిలో మొత్తం 59 కుష్టు కేసులు నమోదయ్యాయి. వీరిలో పురుషులు 38 మంది, స్త్రీలు 21 మంది, వీరిలో 9 మంది చిన్నారులు ఉన్నారు. ఎం.బి. కేసులు 42, పి.బి. కేసులు 17గా గుర్తించి సమయానుకూలంగా చికిత్సలు అందించాము. ప్రస్తుతం 11 మంది చికిత్స పొందుతున్నారు, వారి ఆరోగ్యం నిలకడగా ఉంది" అని తెలిపారు. జిల్లా పరిధిలోని 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో పారామెడికల్



సిబ్బంది, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిని పరిశీలించనున్నారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు ఉన్న వారిని గుర్తించి వివరాలు నమోదు చేయాలని, మచ్చలను నిర్లక్ష్యం చేయకుండా శరీర పరీక్షలు పూర్తిగా చేయాలని సూచించారు. అందుకోసం ఆడవారిని ఆశా కార్యకర్తలు, మగవారిని పురుష వాలంటీర్లు పరీక్షించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. గుర్తించిన అనుమానిత కేసులను తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ద్వారా పరీక్షించి అవసరమైన చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు క్షయ వ్యాధి అధికారి డా. ఎం. కిరణ్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి యం. సంజీవ పాత్రుడు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన పి.ఎస్.కె ఫౌండేషన్.....

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు పి.ఎస్.కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ..

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట టౌన్ ఎస్ఐ నాగరాజు .

పి ఎస్ కే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం నిరుపేద కుటుంబాల ఆదుకోవడమే..

ఇప్పటివరకు 10000 కు పైగా కటిక నిరుపేద కుటుంబాల కడుపు నింపిన పి.ఎస్.కే ఫౌండేషన్.

పి ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్





**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం లో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పేరుపై పిఎస్కే ఫౌండేషన్ నిర్మించి ఎంతోమంది నిరుపేద కుటుంబాల ఆకలిని తీరుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను జమ్మికుంట పట్టణంలో చేస్తుంది. పి.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ మా నాన్నగారి పేరు పై ఫౌండేషన్ ఏర్పాటు చేయడం ఆ ఫౌండేషన్ మా నాన్నగారి జన్మదినం సందర్భంగా ఎంతోమంది కటిక నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తూ ఎంతోమంది ఆకలికి అలమటిస్తున్న పేద ప్రజల కడుపు నింపుతూ సామాన్య నిరుపేద కుటుంబాల విద్యార్థులకు అవసరమైన బ్యాగులు బుక్స్ అందిస్తూ సేవలు చేయడం చాలా ఆనందంగా ఉందని ఈరోజు జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట టౌన్ ఎస్ఐ ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషమని ఇకముందు ఎన్నో సేవా కార్యక్రమాలు మా పిఎస్కే ఫౌండేషన్ ద్వారా చేస్తామని కటిక నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఎలాంటి అవసరాలు ఉన్న మమ్ములను సంప్రదించాలని తెలిపారు. దాదాపు పిఎస్కే ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు పదివేల నిరుపేద కుటుంబాల ఆకలి తీర్చడం జరిగిందని ఇంకా ముందు ముందు పిఎస్ కే ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తామని హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న నాయకులు మరియు వ్యాపారవేత్తలు ఉద్యోగస్తులు మా పిఎస్కే ఫౌండేషన్ లో పాలు పంచుకోవాలని మీడియా ముఖంగా కోరారు.ఈ కార్యక్రమంలో పిఎస్కే ఫౌండేషన్ టీం సభ్యులు మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గన్‌మెన్ కూతురి వివాహానికి హాజరైన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గన్‌మెన్ లకావత్ తిరుపతి కూతురి వివాహానికి హనుమకొండలోని అభిరాం గార్డెన్స్‌లో హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా జనగామ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు

## జనగామ అమ్మ క్యాంటీన్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జేక్సాని కాశీ విశ్వనాథం మానవతా దృక్పథంతో జనగామ జిల్లా ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన నిరుపేద కుటుంబాలకు ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా అమ్మ ఫౌండేషన్ చేసే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న జాక్సానీ కాశీ విశ్వనాథం సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని కరోనా కష్టకాలంలో కూడా తోచనంత సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని ప్రజలు కూడా దాతలు జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కాలం కావాలని పిలుపునిచ్చారు ఈ సేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు మహమ్మద్ అఫ్రోజ్ ఊల్లేంగుల మణి తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్...

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**హాజిపల్లికి చెందిన కృష్ణవేణికి రూ.3. 20 లక్షల విలువ గల ఎల్.ఓ.సీ అందజేత**


**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఫరూఖ్ నగర్ మండలంలం హాజిపల్లికి చెందిన కృష్ణవేణి 3లక్షల 10వేల రూపాయల విలువ గల ఎల్.ఓ.సీని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స



కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వెంటనే స్పందించి తమకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్యే గారికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజపల్లి సీనియర్ నాయకుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

## గుమ్మిలేరు లో రోడ్డు ప్రమాదం..

**మానవత్వం చాటిన అనపర్తి ఎస్సై శ్రీను నాయక్**



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** ఆలమూరు మండలం గుమ్మిలేరు రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆలమూరు కోర్టు కి వచ్చి అనపర్తి వెళ్తున్న ఎస్ఐ శ్రీను నాయక్ చూసి వెంటనే స్థానిక ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. అటుగా వెళుతున్న ప్రయాణికుల మానవత్వం చూపించిన అనపర్తి ఎస్సై శ్రీను నాయక్ కి అభినందనలు తెలియజేశారు. పూర్తి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్ దర్యాప్తులో వెల్లడిస్తారని ఎస్సై తెలియజేశారు.

# ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ ప్రార్ధన మందిరం.. మెదక్ చర్చి

**ఈ చర్చి నిర్మాణ సమయంలోనే మెదక్‌కు "మెతుకు సీమ" అనే పేరు**

**మెదక్ చర్చిని సందర్శించిన షాద్ నగర్ "జర్నలిస్ట్ కెపి" మిత్రబృందం**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** తెలంగాణలో ప్రముఖ పర్యాటక ప్రదేశం.. ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ ప్రార్ధన మందిరం.. మెదక్ చర్చికి గత ఏడాదితో 100 ఏళ్లు పూర్తి చేసుకుంది. శత వసంతాలు పూర్తి చేస్తున్న మెదక్ చర్చినీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీ మిత్రబృందం జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్, మిత్రులు పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, బ్రిలియంట్ ప్రభాకర్ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్ తదితర మిత్ర బృందం గురువారం వందేళ్ల చరిత్ర ఉన్న మెదక్ కేథడ్రల్ చర్చినీ సందర్శించారు. ఈ చర్చి నిర్మాణం ఓ అద్భుతం అని కేపీ మిత్ర బృందం పేర్కొన్నారు. వందేళ్లు పూర్తి చేసుకునీ 101 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా చర్చిని సందర్శించుకున్న సందర్భంగా దీనికి సంబంధించిన ముఖ్య విషయాలు కొన్ని సేకరించాము.. ఈ అద్భుత కట్టడం గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు హలో షాద్ నగర్ కేపీ ద్వారా తెలుసుకుందామా..

**175 అడుగుల ఎత్తు..100 అడుగుల వెడల్పుతో కనిపించే ఈ చర్చి నిర్మాణం వెనుక..**

భారతీయ నిపుణులతో పాటు, విదేశీ నిపుణుల కళ కూడా దాగుంది. రెండంతస్తుల్లో నిర్మించిన ఈ కట్టడం, శిఖరం.. వందేళ్లు పూర్తైనా ఏమాత్రం చెక్కు చెదరకుండా ఉందంటే ఈ నిర్మాణం ఎంత పటిష్ఠంగా నిర్మించారో అర్థం చేసుకోవచ్చు. నిర్మాణం పటిష్టంగా ఉండేందుకు ఆనాడు.. భారతీయ పురాతన పద్ధతులను అనుసరించినట్టు చెప్తుంటారు. గోడలు, నిర్మాణమే కాదు.. చర్చిలోపల.. రంగురంగుల గాజు ముక్కలతో ఏర్పాటు చేసిన పెయింటింగ్స్ ఈ చర్చికే హైలైట్. ఏసుక్రీస్తు పుట్టుక, శిలువ వేయడం, ఆరోహణం ఇవన్నీ ఈ పెయింటింగ్స్‌లో కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంటాయి. ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే.. ఇవన్నీ ఒకే గాజుపై వేసినవి కాదండోయ్. ఇంగ్లాండ్‌లో గాజు ముక్కలపై విడివిడిగా పెయింటింగ్ వేసి.. వాటినికి ఇక్కడికి తీసుకొచ్చి అమర్చారు. కాగా.. సూర్య కిరణాలు పడితేనే ఆ పెయింటింగ్స్ కనిపించటం వీటి అసలు ప్రత్యేకత. అంటే ఉదయం 6 గంటల నుంచి మొదలు సాయంత్రం 6 గంటల వరకే.. ఈ పెయింటింగ్స్ కనిపిస్తాయి. 6 గంటల తర్వాత ఫ్లడ్ లైట్స్ వేసి వెతికినా కనిపించవు. దీని వెనుక ఉన్న పరిజ్ఞానం అందరినీ అబ్బురపరుస్తుంది. మరో విశేషం ఏమిటంటే.. ఉత్తరం దిక్కున ఉన్న మూడో కిటికీపై అసలు సూర్య కిరణాలే పడవు. అయినా.. అది ప్రకాశిస్తుంటుంది. ఇక్కడి రాళ్లపై సూర్య కిరణాలు వక్రీభవనం చెంది ఆ కిటికీపై పడటం వల్ల ఇలా జరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తుంటారు. చర్చి నిర్మాణంలో వాడిన మార్బుల్స్‌ను ఇంగ్లండ్, ఇటలీ నుంచి తీసుకొచ్చినట్టు చరిత్రకారులు చెప్తుంటారు. చర్చి లోపల రీసౌండ్ రానివిధంగా నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకున్నారు. చర్చి మొత్తం నిర్మాణానికి కేవలం రాతి, డంగు సున్నాన్ని మాత్రామే వాడటం ఇంకో ప్రత్యేకత. పిల్లర్లు, భీములు లేకుండా రెండు అంతస్తులతో విశాలమైన ప్రార్థనా మందిరంతో పాటు, పొడవైన శిఖరాన్ని నిర్మించడం అనాటి నిపుణుల నైపుణ్యానికి నిదర్శనం. 200 అడుగుల పొడవుతో సువిశాలమైన చర్చి.. సందర్శకులను ఇట్టే కట్టిపడేస్తుంది. అది 1914 సంవత్సరం. మొదటి ప్రపంచయుద్ధం జరుగుతున్న సమయం. అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో వేలాది మంది యుద్ధానికి సమిధలయ్యారు. ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఇందుకు భారత్ మినహాయింపేమీ కాదు. చేసుకునేందుకు పనిలేక.. తినేందుకు తిండిలేక.. రోజుకు లెక్కబెట్టుకుంటూ బిక్కుబిక్కుమంటూ గడిపారు. అలాంటి



భయంకరమైన కరువు పరిస్థితుల్లో చార్లెస్ వాకర్ అనే ఇంగ్లాండ్ దేశస్థుడు కరుణామయుని కోవెల నిర్మాణం తలపెట్టారు. ఇలాగైనా ప్రజలకు కాస్త పని దొరుకుతుందనేది చార్లెస్ ఆలోచన. ఇందుకోసం.. ఆరో నిజాం 1000 ఎకరాల భూమిని కేటాయించారు. 1914లో ప్రారంభమైన చర్చి నిర్మాణం 1924 డిసెంబర్ 25న పూర్తైంది. పదేళ్ల పాటు సుమారు 12 వేల మంది కూలీలు ఈ నిర్మాణంలో పాలుపంచుకుని ఉపాధి పొందారు. ఈ చర్చి నిర్మాణ సమయంలోనే మెదక్‌కు "మెతుకు సీమ" అనే పేరు వచ్చిందని చెప్తుంటారు..

# ఘనంగా పోషణ మహోత్సవం

**ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బూర్గుల లోని ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్లో ప్రగతి పోషణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అన్నారం సెక్టర్ లోని అంగన్వాడి కేంద్రాల పరిధిలోని 40 మంది గర్భిణీలకి శ్రీమంతం, 47 విద్యార్థులకు అక్షరాభ్యాసం, 27 మంది చిన్న పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం మరియు 13 మంది కిషోర బాలికలకు స్నేహ ప్రోగ్రాం నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అలోక్ అగర్వాల్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి జరగాలంటే అది తల్లి గర్భం నుండే మొదలు అవుతుంది, కావున గర్భిణీలు మొదటి వెయ్యి రోజులు చాలా జాగ్రత్తగా ఉండి అంగన్వాడి ఏఎన్ఎం డాక్టర్ సలహాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని, పుట్టిన బిడ్డకు తల్లిపాలు రోగనిరోధక శక్తికి చాలా దోహదపడుతుందని తెలియజేశారు, షాద్నగర్ సిడిపిఓ ఉదయ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టి పిల్లల భవిష్యత్తుకు సహకరించాలని భేటీ బచావో బేటి పడావో నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితురాలుగా గతంలో షాద్నగర్ డివిజన్ సిడిపిఓ గా పనిచేసి ప్రస్తుతం స్టేట్ ఆఫీసులో సేవలందిస్తున్న శబన హుస్సేన్ మాట్లాడుతూ ఇంద్రధనస్సులో ఏడు రంగులు ఏ విధంగా అయితే ఉంటాయో వారానికి ఏడు రోజులు ఏ విధంగా ఉంటాయో అన్ని రకాల కూరగాయలు, పండ్లు, పాలు, కోడిగుడ్లు తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోహర్ సెక్టార్ సూపర్వైజర్లు సంధ్యారాణి, విజయ జయలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ జయప్రకాశ్ ప్రగతి పోషకాహార లోప నిర్మూలన సభ్యులు శంకర్, నవ్య, లావణ్య, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ మురళీకృష్ణ, ప్రగతి, తులసి, శృతి, జగదీష్, కార్తీక్, శ్రీకాంత్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు..

# జనగామ అమ్మ ఫౌండేషన్ టీం కొత్త తెలంగాణ చరిత్ర సభ్యులు తో పాటు టార్చ్ నిర్వాహకులు

**అరవింద్ ఆర్య స్థపతి రఘువీర్ నిండిగొండ ప్రజలు శ్రమదానం చేసి త్రికూట ఆలయం లో ఉన్న చెత్త చదరం గడ్డిని తొలగించి ఆలయ పరిస్థితిపై ప్రభుత్వానికి విన్నవించారు**

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ అమ్మ ఫౌండేషన్ టీం కొత్త తెలంగాణ చరిత్ర సభ్యులు తో పాటు టార్చ్ నిర్వాహకులు అరవింద్ ఆర్య స్థపతి రఘువీర్ నిండిగొండ ప్రజలు శ్రమదానం చేసి త్రికూట ఆలయం లో ఉన్న చెత్త చదరం గడ్డిని తొలగించి ఆలయ పరిస్థితిపై ప్రభుత్వానికి విన్నవించారు 13వ శతాబ్దానికి చెందిన ఆలయం చరిత్ర ఆనవాళ్లు రాతి కట్టడాలు రక్షించాలని ఆలయ పరిరక్షణకు ప్రభుత్వం పురావస్తు శాఖ దృష్టి కేంద్రీకరించి అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు జనగామ జిల్లాలోని నిడిగొండ గ్రామంలో అలనాటి కాకతీయ,నతవాడి సామంత రాజుల చారిత్రక చిహ్నంగా దర్శనమిస్తూ శిధిల చరిత్రకు ఆధారమై ఉన్న త్రికూట ఆలయంలో కొత్త తెలంగాణ చరిత్రబృందం,టార్చ్,అమ్మ ఫౌండేషన్ ,నిడిగొండ గ్రామ ప్రజలు ,యువత అధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయ పరిసరాలను శుభ్ర పరుస్తూ స్వచ్ఛ్ స్మారక్ కార్యక్రమాన్నినిర్వహించారు.ఘనమైన మన వారసత్వ సంపదలను మనమే పరరక్షించుకోని ముందు తరాలకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ జనగామ జిల్లాకు తలమానికంగా 13వ శతాబ్దానికి చెందిన ఆలయాన్ని పరిరక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు పురావస్తు శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రివర్యులు కొండ సురేఖ ఇన్చార్జ్ మంత్రి జనగామ జిల్లా కలెక్టర్ నిడిగొండ గ్రామంలోని త్రికుటాలయం పురాతనమైన కట్టడాల రక్షణ ఆలయ అభివృద్ధిపై సమీక్షించి ఆలయాన్ని రక్షించి అభివృద్ధిపరిచేలా చర్యలు చేపట్టాలని జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరపున ఆలయ పూజారి గ్రామ ప్రజలు కోరుకుంటున్నాం ఈ శ్రమదాన కార్యక్రమంలో నిడిగొండ ప్రజలు జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ ప్రతినిధులు కొయ్యడ రవి, పండుగ నరేష్, గొల్లురి చందు నారాయణపురం అప్పు, బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు



## సెల్ ఫోన్ లాక్కునే అధికారం మీకు ఏ చట్టంలో ఉంది అని పోలీస్ యంత్రాంగాన్ని ప్రశ్నించిన చిర్ల జగ్గిరెడ్డి

**జగన్ ఇచ్చిన స్థలంలో వాళ్లు ఇల్లు కట్టుకుంటే వెళ్లి ఫోటోలు దిగడానికి మీ పచ్చ పార్టీ నేతలకు సిగ్గు లేదా.... చిర్ల జగ్గిరెడ్డి**

**అధికారపక్షం ప్రతిపక్షాలు విమర్శలు చేసుకుంటారు కానీ ఎవరైనా గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి, అందులో ఎవరు తప్పైనా నేను వాళ్ళని సమర్ధించను..... చిర్ల జగ్గిరెడ్డిలి**




**సామాన్యుడి అస్త్రం తెలుగు కోనసీమ :** ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గంలో అంబాజీపేట మండల కన్వీనర్ విత్తనాల శేఖర్ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. మీడియా సమావేశంలో జగిరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలని ప్రైవేట్ పరం చేయడం మీద మరి ఏదైతే ఒక ఉద్యమం నిన్న జరిగిందో దానికి కష్టపడి పోరాడినటువంటి పి గన్నవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ గానీ, లేదా ఉన్నటువంటి నాయకులు, క్యాడర్ అందరినీ కూడా అభినందించడం జరుగుతుంది అన్నారు.ఈ మెడికల్ కాలేజీలు ప్రజల యొక్క ఆస్తులు ప్రజలకే దక్కాలనేటువంటి ఒక ప్రతిపక్షం యొక్క వినతి కనీసం ఇక్కడ ఒక ఆర్డిఓ కు కానీ లేదా ఎంఆర్ఓ కానీ ఇవ్వడం కూడా కుదరదనే విధంగా ఇక్కడ ప్రతిపక్షాలు ఇక్కడ కోఆర్డినేటర్ మీద మండల కన్వీనర్ల మీద అదేవిధంగా ఉన్నటువంటి మాజీ ఎమ్మెల్యే మీద ఇంకా ఉన్నటువంటి మరి కార్యకర్తల మీద వారు చేసినటువంటి కార్యక్రమాన్ని ఖండిస్తున్నాం అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పోలీసులు వ్యవహరించిన తీరుని తీవ్రంగా మేము ఖండిస్తున్నాం.ఎందుచేతంటే వారిని ఆపడం తప్పు కాదు.కానీ వారు వెళ్తూ ఉంటే మీకు ఉన్నటువంటి కోఆర్డినేటర్ గారి యొక్క సెల్ ఫోన్లు సైతం లాగేసుకుని సాయంత్రం మళ్ళీ మీ ఇష్టానుసారంగా మీరు ఇవ్వడం అంటే.నేను ఇక్కడ ఉన్నటువంటి ఈ జిల్లా ఎస్పీ , పోలీస్ యంత్రాంగాన్ని అంతటినీ కూడా అడుగుతున్నాను.ఏ చట్టంలో మీకీ అధికారం కల్పించారో నేను అడుగుతున్నాను. అధికార పక్షం ప్రతిపక్షాలు విమర్శలు చేసుకుంటారు, వీళ్ళకేం ఆస్తి తాగాదాలు కాదు. ఎవరైనా గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి, అందులో ఎవరు తప్పైనా నేను దాన్ని నేను సమర్ధించట్లే కానీ. ఏదైతే ఆరోగ్యశ్రీని ఈ యొక్క నారా చంద్రబాబు నాయుడు నిర్వీర్యం చేస్తున్నాడని మాట మాట్లాడారో, లేదా సీఎం రిలీఫ్ మరి జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ఏ రకంగా ఉంది ఈ రోజున మీరు దశల వారీగా ఈ ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని మీరు మరి నిర్వీర్యం చేస్తున్నటువంటి మాట వాస్తవం కాదా అని నారా చంద్రబాబు నాయుడు అని అడుగుతున్నాం. ఇవాళ ఉన్నటువంటి శాసన సభ్యులు గాని, పచ్చ చొక్కా నేతలు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్థలాల్లో వాళ్ళు పాపం కష్టపడి ఇల్లు కట్టుకుంటే, ఇవాళ అక్కడికి వెళ్లి నుంచుని ఫోటోలు దిగి దాన్ని సామూహిక గృహ ప్రవేశాలు మేము చేసేసామని చెప్పుకోవడానికి మీకు సిగ్గేట్లేదా అని చెప్పి ఈ సందర్భంగా మేము అడుగుతున్నాం. మరలాగే మరి వాంట్లని సరిపెట్టకుండా మరి ఏదైతే ఇవాళ నిన్న ఏదో కార్యక్రమం పెట్టారు యూనిట్ ఇంచార్జులని. తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జులు ప్రజలందరూ మేల్కోవాలని చెప్పి సందర్భంగా నేను మనవి చేస్తూ ఉన్నా. ఎప్పుడైనా చూడండి కొన్ని కొన్ని మాటల దొంగలు పడతారు జాగ్రత్తగా ఉండండి అని చెప్పి పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తూ ఉంటారు. అట్లాగే ఈ రోజున రాత్రుల్లో దొంగలు పడ్డారన్న చందంగా ఒకవైపున మెడికల్ కాలేజీని అమ్మి ఒక. ఒకవైపున ఉన్నటువంటి రాష్ట్రంలో ఉన్నటువంటి స్థలాలమ్మి ఇవాళ ఇది సరిపోదు అన్నట్టు మళ్లీ ఎవరైతే గత జన్మభూమి కమిటీ మెంబర్లు ఉన్నారో వారిని మళ్లీ పేరు మార్చి చంద్రబాబు నాయుడు యొక్క నైజం పేరు మార్చి మళ్ళీ దండుకోవడానికి జన్మభూమి కమిటీ మెంబర్లు అని చెప్పి ప్రమాణ స్వీకారాలు చేయించిన విషయం ప్రజలందరూ గమనిస్తూ ఉన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, పి గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు చింతలపాటి శ్రీనివాసరాజు, సిఇసి మెంబర్ చింతా అనురాధ, సిఇసి మెంబర్ పేరి కామేశ్వరరావు, మాజీ శాసన సభ్యురాలు పాముల రాజేశ్వరి దేవి , మండల కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడిపల్లి గ్రామం లో ప్రమాదం.. యువకుడు తీవ్ర గాయాలు



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్తుడు ముక్కెర రాజు కుమార్ ఈత చెట్టు ఎక్కి కిందికి దిగుతున్న సమయంలో అకస్మాత్తుగా జారి పడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే స్థానికులు అతనిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం

## సిపిఐ శతజయంతి ఉత్సవాల ప్రచార జాతర విజయవంతం చేయండి

**కోరుట్ల :** భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించి సిపిఐ వచ్చేనెల డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో దేశవ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించు కుంటుందని ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని నవంబర్ 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు అదిలాబాద్ జిల్లా జోడి ఘాట్ నుండి భద్రాచలం వరకు జరుగు రాష్ట్ర ప్రచార జాతరను విజయవంతం చేయాలని సిపిఐ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపునిచ్చారు. గురువారం జగిత్యాల జిల్లా సిపిఐ జనరల్ బాడీ సమావేశం సీ ప్రభాకర్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా శతజయంతి ఉత్సవాల కరపత్రం విడుదల చేశారు.ఆనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి చేయడానికి దేశ స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని సమసమాజ నిర్మాణం కొరకు..




# కొరియర్ వచ్చిందంటూ...
# ఫోన్ హ్యాకింగ్!


పార్సిల్ కోసం తాము చెప్పిన నంబర్కు డయల్ చేయాలంటూ ట్రాప్లోకి..

కాల్ ఫార్వర్డింగ్ ఆన్ కాగానే ఫోన్ హ్యాక్ చేస్తున్న వైనం

డబ్బు కావాలంటూ బాధితుల నంబర్ నుంచే బంధువులకు మెసేజ్

నిజమేనని నమ్మి నేరగాళ్లు చెప్పిన నంబర్కు డబ్బులు పంపుతున్న వ్యక్తులు

అసలు విషయం తెలిసి ఖంగుతింటున్న బాధితులు






ఈజీ మనీ, అక్రమ సంపాదనకు అలవాటు పడిన సైబర్ నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త రూట్ను ఎంచు కున్నారు. ఇన్నాళ్లు బ్యాంక్ కేవైసీని అప్డేట్ చేయాలి. పార్ట్ టైమ్ ఉద్యోగాలు ఇప్పిస్తాం, స్టాక్ మార్కెట్ టిప్స్, పెట్టుబడి పేరుతో మోసాలకు పాల్పడిన కేటుగాళ్లు ఇప్పుడు ఫోన్ హ్యాకింగ్కు తెర లేపారు. ప్రధానం గా ఏపీకే ఫైల్స్, కాల్ ఫార్వార్డింగ్ ట్రిక్స్ ద్వారా మోసాలకు పాల్పడడం ఇటీవల పెరిగిపోయింది. ఖమ్మం జిల్లాలోని ఇద్దరు ఆఫీసర్లు వారం రోజుల వ్యవధిలోనే సైబర్ నేరగాళ్ల బారిన పడి ఫోన్ హ్యాకింగ్కు గురి కావడం కలకలం రేపుతోంది.

**హ్యాక్ చేస్తారిలా...**

సైబర్ నేరగాళ్లు తాము ఎంచుకున్న నంబర్కు వాట్సప్ లింక్ గానీ, ఏపీకే ఫైల్స్ గానీ పంపుతారు. దానిని క్లిక్ చేయగానే హ్యాకింగ్కు సంబంధించిన యాప్ ఫోన్లో ఇన్స్టాల్ అవుతుంది. దాని ద్వారా హ్యాకింగ్కు గురైన వ్యక్తి ఫోనక్కు వచ్చే ఎస్ఎంఎ స్లు, ఓటీపీలు సైబర్ నేరగాళు తెలుసుకుంటూ.. తమ ఫోన్లలో అదే నంబర్పై వాట్సప్ ను రిజిస్టర్ చేసుకుంటారు. దీని వల్ల హ్యాకింగ్ గురైన వ్యక్తి ఫోన్లో వాట్సప్ లాగవుట్ అవుతుంది. తర్వాత అదే నంబర్ నుంచి 'నా యూపీఐ పనిచేయడం లేదు.. అర్జంట్గా డబ్బులు కావాలి' అంటూ తమ యూపీఐ నంబరు ఇచ్చి వాట్సప్ లో ఉన్న కాంటాక్ట్స్ మెసేజ్ పెడుతారు. మెసేజ్ వచ్చిన నంబర్ తమకు తెలిసిన వ్యక్తిదే కావడంతో నిజ మేనని భావించిన అవతలి వ్యక్తులు మెసేజ్లో సైబర్ నేరగాళ్లు చెప్పిన నంబర్కు డబ్బులు పంపి స్తుంటారు. దీంతో ఆ డబ్బులన్నీ సైబర్ నేరగాళ్ల అకౌంట్లోకి వెళ్లిపోతుంటాయి.

మరో పద్ధతిలో.. సైబర్ నేరగాళ్లు తాము అనుకున్న నంబర్కు ఫోన్ చేసి 'మీకు కొరియర్ వచ్చింది.. కానీ మిమ్ములను కాంటాక్ట్ కావడం వీలు కావడం లేదు.. కాబట్టి లి 21 లి తర్వాత తాము చెప్పే నంబర్ ఎంటర్ చేశాక చ నొక్కి డయల్ చేయండి' అని చెబుతున్నారు. దీంతో నిజమేనని నమ్మిన వారు సైబర్ నేరగాళ్లు చెప్పినట్లే చేయడంతో సదరు వ్య క్తికి సంబంధించిన కాల్స్, మెసేజ్లు అన్నీ సైబర్ నేరగాళ్లు చెప్పిన నంబర్కు ఫార్వార్డ్ అవుతాయి. అలా కాల్స్, మెసేజ్ ద్వారా ఫోన్ను హ్యాక్ చేసి డబ్బులు కావాలంటూ అతడి కాంటాక్ట్ లో ఉన్న నంబర్లకు మెసేజ్లు పెడుతున్నారు. తీరా బాధితుడు అసలు విషయాన్ని గుర్తించి దానిని సరిచేసుకునేలోపే.. కొందరు వ్యక్తులు డబ్బులు పంపిస్తుండడంతో నష్టపోతున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

మొబైల్ హ్యాక్ అయిందని అనుమానం వచ్చిన వెంటనే సెట్టింగ్స్ కి వెళ్లి కాల్ ఫార్వార్డింగ్ను డిజేబుల్ చేయాలి. తెలియని, అనుమానాస్పద యాప్ను ఇన్స్టాల్ చేసుకోకూడదు.

ఫోన్లో ఫ్యాక్టరీ రీసెట్ చేసుకుంటే హ్యాకింగ్ బారి నుంచి తప్పించుకోవచ్చు.

యాప్స్ లింక్లు, ఏపీకే ఫైల్స్ నుంచి కాకుండా.. ప్లే స్టోర్, యాప్ స్టోర్ నుంచి మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలి.

వాట్సాప్కు టూ స్టెప్ వెరిఫికేషన్ ఆన్ చేసుకుంటే హ్యాకు గురికాకుండా కాపాడుకోవచ్చు.

సైబర్ మోసాలకు గురైతైవెంటనే 1930కి కాల్ చేయడంతో పాటు www.cybercrime.gov. in వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయాలి.

# రైతులు దళారులకు నమ్మి మోసపోవద్దు

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల :** రైతులు దాళారులకు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు.మేప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 15వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రారంభించి,వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వారి కి రూపాయలు 2,300 మద్దతు ధర ప్రకటించిన,ఎఫ్సీఐ నిబంధనల వల్ల రాష్ట్రం ధాన్యం సేకరణతో రాష్ట్రానికి రూపాయలు 3 వేల కోట్ల నష్టం వస్తుందని,అట్టి నష్టాన్ని కేంద్రం భరించాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు అమ్మడం ద్వారా సరైన మద్దతు ధర పొందవచ్చునని అన్నారు.రైతులు నూతన సాంకేతికత ఉప యోగించి దేశంలో రాష్ట్రములో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను పండించాలని అప్పుడే లాభాలు వస్తాయని తెలిపారు.కండ్ల పల్లి చెరువు పునరుద్ధరణ కు 27 లక్షల మంజూరు చేయటం జరిగింది..అధికారుల నిర్లక్ష్యంతో నాసిరకం పనులు జరిగాయిన్నారు.లింగం పెట్ గోవింద్ పల్లిలో మోప్మ వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని దృష్టికి వచ్చిందని కొనుగోలు కేంద్రం ఏర్పాటు కు కృషి చేస్తా అన్నారు. హామిలేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి...ప్లాట్ లు పెట్టేటప్పుడు యజమానులు ఆలోచన చేయాలని..పట్టణంలో ప్లాస్టిక్ నివారణ ప్రజల అందరి బాధ్యత అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా మెప్మా కు ఆదాయం రావడం అభినందనీయం,మహిళ సంఘాలు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు తో



శుభ కార్యక్రమాలకు ఇవ్వడం వల్ల ఆదాయం పొందే అవకాశం ఉంది అని ఆదాయ మార్గాలు సృష్టించుకోవాలని అన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయిని అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తానని‌జగిత్యాల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు.మహిళా సంఘాల అభ్యున్నతి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, పట్టణం నలువైపులా మార్కెట్ లు పార్కులు ఏర్పాటు చేయటం జరిగిందని, 15 వ వార్డులో 2 కోట్ల 21 లక్షలతో పనులు జరిగాయినిరోడ్డు వేసేటపుడు మొక్కలు నాటడం కోసం స్థలం కేటాయించాలని అధికారులకు సూచించారు. పట్టణం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డీఈ ఆనంద్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్ ,మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్, మెప్మ ఏవో శ్రీనివాస్,ఏఈ అనిల్, శరణ్,టీపీబీవో శ్రీకర్,టీఎంసీ రజిత నాయకులు డిష్ జగన్, కుసరి అనిల్,పిట్ట ధర్మరాజు, శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రావు పంబల రాము కూతురు రాజేష్, దుమాల రాజ్ కుమార్, శరత్ రావు, కూతురు శేఖర్, మహిళలు పాల్గొన్నారు.

# కురుమూర్తి స్వామి వారి సేవలో స్పీకర్ ప్రసాద్,

అనిల్ కుమార్ యాదవ్



**అస్త్రం, శేరిలింగంపల్లి :** కురుమూర్తి స్వామి ఆశీస్సులు ప్రజా ప్రభుత్వంపై ఉండాలని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బ్రహ్మోత్సవం సందర్భంగా స్పీకర్ తో పాటు మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసనసభ్యుడు జి.మధుసూదన్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్పీకర్ మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో ఆ భగవంతుడు ముఖ్యమంత్రి, ప్రజా ప్రభుత్వంకి శక్తి ప్రసాదించాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండో సారి అధికారంలోకి రావాలని కోరినట్లు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గానికి వచ్చిన స్పీకర్ ప్రసాద్ కుమార్, అనిల్ కుమార్ యాదవ్ లకు టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ నివాసంలో స్థానిక ఎంఎల్ఏ జీఎంఆర్ సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు మేఘ రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మయూరి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి:

కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**అస్త్రం, మియాపూర్ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ వాసులు కాలనీలోని పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ వాసులు తనదృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్వయంగా కాలనీలో పర్యటించి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులను, సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని, మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు. కాలనీలో దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీ అధ్యక్షుడు కె రామరాజు, కిషోర్, హరికృష్ణ, ప్రవీణ్ రెడ్డి, రమణా రెడ్డి, రామిరెడ్డి, రఘురామ రాజు, నాగరాజు, శ్రీనివాసరావు, నరేంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.

# హైమాస్ లైట్స్ ను ప్రారంభించిన కార్పొరేటర్

రాగం నాగేందర్ యాదవ్



**అస్త్రం, శేరిలింగంపల్లి:** డివిజన్ లో ఏర్పాటుచేస్తున్న హైమాస్ లైట్స్ తో డివిజన్ మరింత సుందరంగా మారుతోందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఇందులో భాగంగానే శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్ తో కలిసి ప్రత్యేక పూజలు చేసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... ముఖ్యంగా ఉదయం, సాయంకాలం లో సీనియర్ సిటిజన్స్ మరియు స్థానికవాసులు వాకింగ్, వ్యాయామం ద్వారా దేహదారుఢ్యాన్ని పెంపొందించుకుంటారు వారిని దృష్టిలో పెట్టుకుని హుడా ట్రేడ్ సెంటర్ పార్క్ లో సెంట్రల్ లైటంగ్ సిస్టమ్ ను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు.మౌలిక సదుపాయాలలో భాగంగా హైమాస్ లైట్స్??ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్ సార్, వైస్ ప్రెసిడెంట్ కాశీ విశ్వనాధం, జనరల్ సెక్రటరీ నర్సింహా రావు, ట్రెజరర్ వేణు మోహన్ రావు, జాయింట్ సెక్రటరీ పాండు రంగయ్య, బుచ్చి రెడ్డి, నరసింహ రెడ్డి, లక్ష్మణ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, వేణు మోహన్ రావు, గోపి యాదవ్, సుబ్బారావు, సుధాకర్, కవి, భాస్కర్, మనోహర్ రావు, జివి రావు, సత్యనారాయణ మూర్తి, శర్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలు పాఠశాల యాజమాన్యం పై భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య

## భౌతిక దాడులను తీవ్రంగా ఖండించిన కోరుట్ల ట్రస్మా శాఖ

**కోరుట్ల :** వరంగల్ లో ఒక దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని, కొంతమంది విద్యార్థి సంఘ సభ్యులు పాఠశాల యాజమాన్యం పై భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అనిఈ ఘటనను ట్రాస్మా కోరుట్ల శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని కోరుట్ల ట్రస్మా పట్టణాధ్యక్షుడు భారీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. పాఠశాలల్లో విద్య,శాంతి, క్రమశిక్షణకు నిలయాలని, ఇలాంటి చర్యలు విద్యా వాతావరణాన్ని భంగపరుస్తాయిని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విద్యార్థి సంఘం నాయకులు సమూయమనంతో సత్సంబంధా లను కలిగి వుండాలని ట్రస్మా శాఖ కోరుట్ల తరుపున డిమాండ్ చేశారు. అలాగే బాధిత పాఠశాల యాజమాన్యానికి ట్రాస్మాపూర్తి మద్దతు తెలుపుతోందని చెప్పారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ దీపక్, మహాదేవ్, సత్యనారాయణ బాలాజీ, దామోదర్, రమేష్, శంకర్ పాల్గొన్నారు.

# కొలెస్ట్రాల్ తగ్గేందుకు ఓ సింపుల్ చిట్కా



శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం మంచిదే. కానీ, అది పెరిగితే మాత్రం ముప్పు. ధమనుల్లో అడ్డంకులు ఏర్పడి.. గుండెకు ప్రమాదాన్ని కలిగిస్తుంది. అందుకే కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలి. మందులు అవసరం లేకుండా.. ఇంట్లో దొరికే పదార్థాలతోనే కొలెస్ట్రాల్ తగ్గించుకోవచ్చని ఆయుర్వేద డాక్టర్ సలీం జైదీ చెప్పారు. ఈ రోజుల్లో చాలా మంది అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల ధమనుల్లో రక్త ప్రవాహం తగ్గిపోతుంది. దీని వల్ల శ్వాస ఆడకపోవడం, బలహీనత వంటి సమస్యలు తలెత్తుతాయి. తీవ్రమైన సందర్భాల్లో గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధమనులు.. రక్త నాళాలు, గుండెనాళాల నుంచి శరీరంలోని వివిధ భాగాలకు రక్తాన్ని తీసుకువెళతాయి. ఈ రక్తం శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్, పోషకాల్ని అందిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల ధమనుల్లో అడ్డంకులు ఏర్పడుతాయి. ఈ సమస్య క్రమంగా తీవ్రమవుతుంది. దీంతో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. పెరిగిన కొలెస్ట్రాల్ తగ్గించేందుకు ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ సలీం జైదీ ఓ చిట్కా చెప్పారు. మన వంటగదిలో దొరికే పదార్థాలతోనే పెరిగిన కొలెస్ట్రాల్ తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. లెస్ట్రాల్ పెరగడం వల్ల ధమనల్లో అడ్డంకులు ఏర్పడి.. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి కారణమవుతాయని డాక్టర్ సలీం జైదీ చెప్పారు. వెల్లుల్లి, నిమ్మ, అల్లం, తేనె, యాపిల్ సైడర్ వెనిగర్ ఉపయోగించి రసం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ రసం తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుంతుందని ఆయన చెప్పారు. దీనిని రోజూ తీసుకోవడం వల్ల రక్త ప్రసరణ సరిగ్గా ఉంటుందని సూచించారు. వెల్లుల్లిలో అల్లిసిన్ ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. అంతేకాకుండా ధమనుల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధించడంలో సాయపడతాయి. వెల్లుల్లి ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. నిమ్మకాయలో రోగనిరోధక శక్తిని బలపరిచే విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు అధికంగా ఉంటాయి. దీంతో నిమ్మకాయను తీసుకోవడం వల్ల బ్లాక్ చేయబడిన ధమనులు క్లియర్ అవుతాయి. అంతేకాకుండా కొలెస్ట్రాల్ తగ్గి.. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వంటగదిలో దొరికే ఔషధం అల్లం. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. రోజూ ఓ చిన్న అల్లం ముక్క తినడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. అల్లంలో జింజెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఇన్ఫ్లమేషన్ అంటే శరీరంలో మంట, వాపును నియంత్రిస్తుది. ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తుంది. తేనె ఔషధ గుణాలతో కూడిన సహజ స్వీటెనర్. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. తేనెలో ధమనుల్ని శుభ్రపరచడంలో సహాయపడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరం వ్యాధులతో పోరాడటానికి సాయపడతాయి.

# ఈ పండ్లు తింటే కోలన్ క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది



ఆరోగ్యంగా జీవించడానికి.. మొదటి పునాది మన గట్ హెల్త్ అని చెప్పొచ్చు.. అంటే జీర్ణవ్యవస్థ సరిగా పనిచేయడం. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, మనం ప్రతిరోజూ తినే ఆహారం నేరుగా మన గట్ మైక్రోబయోమ్‌ను ప్రభావితం చేస్తుంది. ఇది శరీరంలో ఉండే 'మంచి బ్యాక్టీరియా' సమూహం. ఈ మంచి బ్యాక్టీరియా ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించి, కోలన్ క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణనిస్తాయి. సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురించి ఒక అధ్యయనం ప్రకారం.. జనాభా పెరగడం, వృద్ధాప్యం, మానవ అభివృద్ధి కారణంగా 2040 లో ప్రపంచవ్యాప్తంగా 3.2 మిలియన్ల కొత్త కొలొరెక్టల్ క్యాన్సర్ కేసులు పెరిగే అవకాశం ఉందని అంచనా. హార్వర్డ్‌లో శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి.. మన పేగు ఆరోగ్యానికి మేలు చేసి.. కోలన్ క్యాన్సర్ ముప్పును తగ్గించే.. కొన్ని పండ్లను మనతో షేర్ చేసుకున్నారు. వాటిలో పోషకాలు, ఫైబర్ సమృద్ధిగా ఉండటమే కాదు, జీర్ణక్రియకు మద్దతు ఇచ్చే, ఇన్ఫ్లమేషన్ తగ్గించే, క్యాన్సర్ ముప్పును తగ్గించే.. సమ్మేళనాలు ఉంటాయి. యాపిల్.. డాక్టర్ సేథి యాపిల్‌లోని పెక్టిన్ కంటెంట్ గురించి ప్రత్యేకంగా చెప్పారు. ఇది గట్ బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేసే ఒక రకమైన కరిగే ఫైబర్. పెద్దప్రేగులో పులిసినప్పుడు.. పెక్టిన్ బ్యూటిరేట్ వంటి షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్‌లను ఉత్పత్తి చేస్తుంది, ఇవి పెద్దప్రేగు కణాలను క్యాన్సర్‌గా మారకుండా కాపాడతాయి. ఫ్రాంటియర్స్‌లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం.. ఆపిల్‌ను రోజూ తింటే.. ఆరోగ్యకరమైన గట్ హెల్త్‌కు మేలు చేస్తుంది, హానికరమైన బ్యాక్టీరియాను తగ్గిస్తుందని, మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ముఖ్యంగా యాపిల్ తొక్కల్లో క్వెర్సెటిన్ ఉంటుంది, ఇది కణాలలో డిఎన్ఎ నష్టాన్ని నివారించే.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. కివి.. పేగు ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో కివీ ఒకటి. దీనిలో ఆక్టినిడిన్ ఉంటుంది, ఇది ప్రోటీన్‌ను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడే సహజ ఎంజైమ్. ఎన్ఐహెచ్ పరిశోధన ప్రకారం కివీ.. ప్రేగు క్రమబద్ధతను ప్రోత్సహిస్తుంది, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. ఇవి పేగు క్యాన్సర్ రావడానికి ముఖ్య కారణాలు అని చెప్పొచ్చు. ఈ పండులో యాంటీఆక్సిడెంట్లు, ప్రీబయోటిక్‌ల ప్రత్యేక మిశ్రమం.. పేగు గోడను బలోపేతం చేస్తాయి, ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తాయి, క్యాన్సర్ ముప్పు తగ్గిస్తాయి. సిట్రస్ పండ్లు.. నారింజ, నిమ్మ, ద్రాక్షపండ్లు లాంటి సిట్రస్ పండ్లు.. రిఫ్రెషింగ్‌గా ఉండటమే కాదు.. అవి న్యాచురల్ డీటాక్స్‌లా పనిచేస్తాయి. సిట్రస్ పండ్లలో ఫ్లేవనాయిడ్లు, విటమిన్ సి అధికంగా ఉంటుందని డాక్టర్ సేథి అన్నారు. ఇవి పేగుల్లో హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి.. క్యాన్సర్‌కు ముఖ్యకారణం. ఎన్ఐహెచ్‌లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం.. సిట్రస్ పండ్లలోని హెస్పెరిడిన్, నరింగెనిన్ వంటి సమ్మేళనాలు పెద్దప్రేగులో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. దానికి మించి, సిట్రస్ పండ్లలోని కరిగే ఫైబర్ గట్ బాక్టీరియాను పోషిస్తుంది, సమతుల్య మైక్రోబయోమ్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది. పుచ్చకాయ.. పేగు ఆరోగ్యానికి ఫైబర్ మాత్రమే కాదు.. హైడ్రేషన్ కూడా చాలా ముఖ్యమని డాక్టర్ సేథి అన్నారు. వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉండే.. పుచ్చకాయలు పెద్దపేగును హైడ్రేట్‌గా ఉంచుతాయి. జీర్ణక్రియను సజావుగా సాగేలా చేస్తుంది. పుచ్చకాయలో లైకోపీన్ ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. లైకోపీన్‌లో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని ఓ అధ్యయనం తెలిపింది.

# ఉడకబెట్టిన గుడ్డు లేదా ఆమ్లెట్.. బరువు తగ్గడానికి ఏది మంచిది?



గుడ్లు అత్యంత చౌకైన, సులభంగా అందుబాటులో ఉండే సూపర్ ఫుడ్స్‌లో ఒకటి. వీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే ఇవి ప్రోటీన్‌కు అద్భుతమైన మూలం. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఆహారంలో గుడ్లు ఒక ముఖ్యమైన భాగం. అయితే కేవలం గుడ్లు తినడం మాత్రమే కాకుండా, మీరు వాటిని ఏ విధంగా వండుతున్నారు అనేదానిపైనే బరువు తగ్గడంలో వాటి ప్రభావం ఆధారపడి ఉంటుందని కొత్త పరిశోధన వెల్లడిస్తోంది. అమెరికన్ కెమికల్ సొసైటీ యొక్క జర్నల్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ ఫుడ్ కెమిస్ట్రీలో ప్రచురించబడిన ఒక అధ్యయనం ఈ విషయంపై కీలక వివరాలను అందించింది. పరిశోధన ప్రకారం.. గుడ్లు ఉడికించే విధానం, గుడ్డులోని ప్రోటీన్ శరీరం ఎలా గ్రహిస్తుంది, జీర్ణం చేస్తుంది అనేదానిని నిర్ణయిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు గుడ్లను ఏ పద్ధతిలో వండుతున్నారనేది చాలా ముఖ్యం. గుడ్డును ఉడకబెట్టినప్పుడు, అదనంగా నూనె లేదా కొవ్వు పదార్థాలు వాడాల్సిన అవసరం ఉండదు. దీనివల్ల ఉడికించిన గుడ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ప్రోటీన్ నిర్మాణం స్థిరంగా ఉండటం వలన, శరీరం దానిని సులభంగా ఉపయోగించుకోగలుగుతుంది. త్వరగా జీర్ణమవుతుంది. ఉడకబెట్టిన గుడ్లు వ్యాయామం తర్వాత కండరాలు కోలుకోవడానికి కూడా సహాయపడుతుంది. ముఖ్యంగా గుడ్డులో ఉండే అధిక ప్రోటీన్ కారణంగా కడుపు ఎక్కువసేపు నిండుగా అనిపిస్తుంది. దీనివల్ల తరచుగా ఆకలి వేయదు. దాంతో అనవసర స్నాక్స్ లేదా అధిక ఫుడ్ తినకుండా ఉంటారు. ఆమ్లెట్ లేదా వేయించిన గుడ్లను చేసేటప్పుడు, నూనె, నెయ్యి లేదా వెన్న వంటి కొవ్వు పదార్థాలను తప్పనిసరిగా ఉపయోగిస్తారు. దీని కారణంగా గుడ్డుకు అదనపు కేలరీలు యాడ్ అవుతాయి. దీనితో పాటు కొంతమంది ఆమ్లెట్‌లో చీజ్, ప్రాసెస్ చేసిన మాంసం వంటివి కలుపుతారు. ఇది కొవ్వు, సోడియం పరిమాణాన్ని మరింత పెంచుతుంది. తద్వారా బరువు తగ్గే ప్రయత్నాలకు ప్రతికూలంగా మారుతుంది. బరువు తగ్గడానికి మీ డైట్‌లో గుడ్లను చేర్చుకోవాలని మీరు భావిస్తే.. ఉడికించిన గుడ్లు తీసుకోవడమే అత్యంత ప్రయోజనకరం అని ఈ నివేదికలు సూచిస్తున్నాయి. ఇవి తక్కువ కేలరీలతో అధిక ప్రోటీన్‌ను అందిస్తాయి.

# బ్రెడ్ తింటున్నారా? ఇలా అయితే మీ ఆరోగ్యం భద్రమా?




బిజీ లైఫ్‌స్టైల్‌లో చాలామంది ఆహారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు. ముఖ్యంగా ఉదయం తీసుకునే అల్పాహారం విషయంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. చాలామంది బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తిగా మానేస్తారు లేదా బ్రెడ్ వంటి సరళమైన ఆహారాన్ని తీసుకుంటారు. ఎక్కువ మంది వైట్ బ్రెడ్‌ను ఇష్టపడతారు. వైట్ బ్రెడ్‌తో చేసిన శాండ్‌విచ్‌లు అత్యంత ప్రాచుర్యం పొందాయి. అయితే, దీని వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉండవు, ముఖ్యంగా మైదాతో తయారు చేయబడడం ప్రధాన కారణం. వైట్ బ్రెడ్‌లోని ప్రాసెస్ చేసిన పిండి శరీరంలో చాలా వేగంగా గ్లూకోజ్‌గా మారుతుంది. దీనిలో ఫైబర్ ఉండకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తారుమారు పెరుగుతాయి. ఈ పెరుగుదల తాత్కాలిక శక్తిని ఇస్తుంది, కానీ ఇన్సులిన్ త్వరగా స్పందించి షుగర్ లెవెల్‌ను తగ్గిస్తుంది. ఫలితంగా, ఆ శక్తి కూడా త్వరగా తక్కువ అవుతుంది. దీని కారణంగా అలసట, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు వస్తాయి. ప్రాసెస్ చేసిన ధాన్యాలు మరియు అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని తరచుగా తీసుకోవడం ద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. వైట్ బ్రెడ్‌లో ఫైబర్ లేకపోవడం వల్ల అది జీర్ణవ్యవస్థలో వేగంగా కదిలి సులభంగా జీర్ణమవుతుంది. ఫలితంగా, అల్పాహారం తీసుకున్న కొన్ని గంటల తర్వాత మళ్లీ ఆకలి అనిపిస్తుంది. ఇది తరచుగా ఉదయం స్నాక్స్ లేదా అనవసరమైన ఆహారం తినడానికి దారితీస్తుంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి ఇది మరింత హానికరం. వైట్ బ్రెడ్ తక్షణ శక్తిని ఇస్తుంది, కానీ దీర్ఘకాలంలో అది కొవ్వు నిల్వకు దారితీస్తుంది. ప్రాసెస్ చేసిన కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర, ఇన్సులిన్ స్థాయిలను పెంచుతాయి, ఫలితంగా మెటబాలిక్ డిసార్డర్స్ కలిగే ప్రమాదం పెరుగుతుంది. వ్యాయామం చేయని వ్యక్తులకోసం ఇది మరింత హానికరం. తెల్ల బ్రెడ్‌లో ఫైబర్ లేకపోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా వస్తాయి. గోధుమలను ప్రాసెస్ చేసినప్పుడు ఫైబర్ ఉన్న ఊక తొలగించబడుతుంది. ఫలితంగా, మలబద్ధకం, ఉబ్బరం, గ్యాస్ లేదా అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. వైట్ బ్రెడ్ తినేవారు పండ్లు, కూరగాయలను కూడా తినే ప్రయత్నం చేయాలి. ఇది కొంతవరకు హానిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఫైబర్ సరిగ్గా పని చేయడానికి, సరిపడినంత నీరు త్రాగడం కూడా అవసరం. ప్రాసెస్ చేసిన కార్బోహైడ్రేట్లను తరచుగా తీసుకోవడం బరువు, ఆకలి మాత్రమే కాకుండా ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది, ట్రైగ్లిజరైడ్లను పెంచుతుంది, శరీరంలో మంటను పెంచుతుంది. దీర్ఘకాలిక మంట గుండె సంబంధిత వ్యాధులు, మెటబాలిక్ సింద్రోమ్ మరియు ఇతర సమస్యలకు దారి తీస్తుంది.

# జీవనశైలితోనే క్యాన్సర్ ప్రభావం



ఆధునిక జీవన శైలిలో క్యాన్సర్ పెరుగుదల ఒక తీవ్రమైన ఆందోళనగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం, ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 మిలియన్ల మంది క్యాన్సర్ కారణంగా మరణిస్తున్నారు. వాస్తవానికి, క్యాన్సర్ ఇప్పుడు మరణానికి రెండవ ప్రధాన కారణంగా నిలిచింది. భారతదేశంలో ప్రతి సంవత్సరం 1.4 మిలియన్లకు పైగా కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. క్యాన్సర్ అనేది శరీరంలోని కొన్ని కణాలు అసాధారణంగా పెరిగి, చుట్టుపక్కల అవయవాలపై ప్రభావం చూపే వ్యాధి. దీన్ని ముందుగానే గుర్తించకపోతే, అది శరీరంలోని ఇతర భాగాలకు వ్యాప్తి చేసి ప్రాణాంతకం అయ్యే అవకాశం ఉంది. కొన్ని రకాల క్యాన్సర్లు జీవనశైలికి నేరుగా ముడిపడి ఉంటాయి. ధూమపానం, మద్యం, జంక్ ఫుడ్, ఊబకాయం, శారీరక వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి వంటి అలవాట్లు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ప్రత్యేకంగా ఊపిరితిత్తులు, కాలేయం, నోరు, రొమ్ము, గర్భాశయం, పెద్దప్రేగు క్యాన్సర్లు ఈ జీవనశైలి ప్రభావం వల్ల వస్తాయి. ఇంకా కొన్ని క్యాన్సర్లు, ఉదాహరణకు రక్త క్యాన్సర్, మెదడు కణితులు లేదా అండాశయ క్యాన్సర్, పూర్తిగా జీవనశైలిపై ఆధారపడి ఉండవు. ఇవి జన్యు, హార్మోన్లు లేదా ఇతర ఆంతరిక కారకాలు వల్ల వస్తాయని వైద్యులు చెబుతున్నారు. అయినప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం వల్ల క్యాన్సర్ రిస్క్‌ను గణనీయంగా తగ్గించవచ్చు.


1. ధూమపానం, పొగాకు పూర్తిగా మానేయడం – ఊపిరితిత్తులు, గొంతు, నోరు, కడుపు క్యాన్సర్ ప్రధాన కారణాలు కావున ఇవి అత్యంత హానికరం.
2. ఆరోగ్యకరమైన జీవనశైలి – సమతుల్య ఆహారం, క్రమపద్ధతిగా వ్యాయామం, బరువు నియంత్రణ. ఇవి రొమ్ము, పెద్దప్రేగు, కాలేయ క్యాన్సర్ రిస్క్‌ను తగ్గిస్తాయి.
3. నియమిత ఆరోగ్య పరీక్షలు, టీకాలు – హెచ్‌పివి, హెపటైటిస్ బి టీకాలు కొన్ని రకాల క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. ప్రారంభ దశలో క్యాన్సర్ గుర్తించటం ద్వారా చికిత్స సులభతరం అవుతుంది.




# రాజమౌళి బిగ్ ఈవెంట్.. హెూస్ట్‌గా ప్రముఖ యూట్యూబర్!

మహేష్ బాబు – రాజమౌళి కాంబోలో వస్తోన్న యాక్షన్ అడ్వెంచరస్ మూవీ ఎస్ఎస్ఎంబీ29. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించి బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు మన దర్శకధీరుడు. ఓ సాంగ్‌ను రిలీజ్ చేయడంతో ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్ రివీల్ చేశారు. అయితే ఈ మూవీ టైటిల్‌పై ఫ్యాన్స్‌లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. టైటిల్ ఎప్పుడెప్పుడు రివీల్ చేస్తారా? అని మహేశ్ బాబు ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాజమౌళి బిగ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో బిగ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 15న గ్రాండ్ ఈవెంట్ జరగనుంది. ఈ వేడుకలో భాగంగా మూవీ టైటిల్‌తో పాటు మహేష్ బాబు ఫస్ట్ లుక్‌ను రివీల్ చేయనున్నారు. దీంతో భారీగా ఫ్యాన్స్ రానున్న నేపథ్యంలో దర్శకుడు రాజమౌళి కొన్ని సూచనలు ఇస్తూ ఒక వీడియో విడుదల చేశారు. ఈవెంట్ పాస్‌లు ఉన్నవాళ్లకు మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన క్లారిటీ ఇచ్చారు. అయితే తాజాగా ఈ ప్రతిష్టాత్మక గ్రాండ్ ఈవెంట్‌కు హెూస్ట్ ఎవరన్నది కూడా టాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. ఇలాంటి పెద్ద పెద్ద ఈవెంట్లకు మన స్టార్ యాంకర్ సుమ ఉండనే ఉంటుంది. సుమతో పాటు ప్రముఖ యూట్యూబర్ ఈ మెగా ఈవెంట్‌కు హెూస్ట్‌గా పనిచేయనున్నారు. బాలీవుడ్‌కు చెందిన ఆశిష్ చంచలానీ హెూస్ట్‌గా కనిపించనున్నారు. ఈ విషయాన్ని ఓ ఫన్నీ వీడియో ద్వారా మేకర్స్ రివీల్ చేశారు. రాజమౌళితో కలిసి ఈ వీడియోను రూపొందించారు. కాగా.. తొలిసారి రాజమౌళి– మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు గ్లోబ్ ట్రాటర్ ?అనే టైటిల్ ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ బిగ్ ఈవెంట్‌లో ఈ విషయాన్ని రివీల్ చేయనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు దాదాపు 50 వేల మందికి పైగా అభిమానులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నవంబర్ 15న సాయంత్రం 7 గంటలకు జియోహాట్‌స్టార్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు.


# 'కొదమ సింహం' రీరిలీజ్.. అదిరిపోయేలా ట్రైలర్




మెగాస్టార్ చిరంజీవి నటించిన కొదమసింహం రీరిలీజ్ కానుంది. 1990లో విడుదలైన ఈ చిత్రంలో కౌబాయ్‌గా చిరు కనిపించారు. ఈనెల 21న సరికొత్త హంగులతో పాటు 4కే విజువల్స్‌తో రీరిలీజ్ కానుంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను షేర్ చేశారు. దర్శకుడు కె.మురళీమోహనరావు తెరెక్కించిన ఈ చిత్రంలో సోనమ్, వాణీ విశ్వనాథ్,రాధ,సుజాత,అన్నపూర్ణ నటించగా మోహన్‌బాబు ముఖ్యపాత్ర పోషించారు. ఈ మూవీని కైకాల నాగేశ్వరరావు నిర్మించారు. ఇప్పుడు కూడా ఆయనే ఈ చిత్రాన్ని 5.1 డిజిటల్ సౌండింగ్‌తో చేయించి మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం విశేషం. ఇది 'హంటర్స్ ఆఫ్ ది ఇండియన్ ట్రెజరీ' అనే పేరుతో ఆంగ్లంలోకి అనువదించబడిన మొట్టమొదటి దక్షిణభారత చలనచిత్రంగా కొదమసింహం రికార్డ్ క్రియేట్ చేసింది. కౌబాయ్ పాత్రలని అంతకు ముందు ఎక్కువగా ఘట్టమనేని కృష్ణ పోషించేవారు. ఈ చిత్రంతో చిరంజీవి మొట్టమొదటి సారిగా పూర్తి నిడివి కౌబాయ్ పాత్రని పోషించారు. బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ రాబట్టిన ఈ మూవీ 20 కేంద్రాల్లో శత దినోత్సవం జరుపుకుంది. ఇందులోని పాటలు 'జపం జపం జపం, కొంగ జపం', 'చక్కిలిగింతల రాగం', 'గుం గుమాయించు కొంచెం' బాగా పాపులర్ అయ్యాయి.

# టెండూల్కర్ ఔట్.. ముంబై ఇండియన్స్‌కు శార్దూల్ ఠాకూర్?





ఐపీఎల్ 19వ సీజన్ రీటెన్షన్ గడువు సమీపిస్తోంది. ఆలోపు ఆటగాళ్ల ట్రేడింగ్, వదిలించుకోవాల్సిన క్రికెటర్ల గురించి ఫ్రాంచైజీలు కసరత్తు చేస్తున్నాయి. ఇప్పటికే సంజూ శాంసన్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ గట్టిగా ప్రయత్నిస్తోంది. ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ సైతం బిగ్ ప్లేయర్ శార్దూల్ ఠాకూర్‌ను కొనేందుకు సిద్ధమవుతోంది. అయితే.. పరస్పర బదలాయింపు విధానాన్నేముంబై అనుసరించే అవకాశ ముంది. లక్నో సూపర్ జెయింట్స్ ఆల్‌రౌండర్ అయిన శార్దూల్‌ను స్వాప్ విధానంలో లేదంటే డబ్బులకైనా తమ గూటికి చేర్చుకోవాలని ముంబై యాజమాన్యం భావిస్తోంది. ట్రేడ్ పద్ధతికి లక్నో అంగీకరిస్తే.. గత సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోని అర్జున్ టెండూల్కర్‌ను లక్నోకు ఇచ్చేయాలని ముంబై అనుకుంటోంది.ఇదే విషయమై లక్నో, ముంబై మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ స్వాప్ డీల్ కుదిరితే సరే.. లేదంటే శార్ధూల్‌ను ఎలాగైనా కొనేందుకు ముంబై ఫిక్స్ అయిందని సమాచారం. పద్దెనిమిదో సీజన్‌లో పెద్దగా రాణించని శార్దూల్‌ను వదిలేసుకోవడమే మంచిదని సంజీవ్ గొయెంకా టీమ్ నిర్ణయించుకుంది. అనుభవజ్ఞుడైన ఈ ఆల్‌రౌండర్ సేవల్ని ఉపయోగించుకునేందుకు ముంబై ఆసక్తి చూపించింది. గాయపడిన పేసర్ దీపక్ చాహర్ స్థానాన్ని శార్దూల్‌తో భర్తీ చేయాలని ముంబై ఇండియన్స్ యాజమాన్యం అనుకుంది. దాంతో, ప్రస్తుతం ఇరు ఫ్రాంచైజీల మధ్య చర్చలు నడుస్తున్నాయి. అన్నీ కుదిరితే త్వరలోనే శార్లూల్ ముంబై జెర్సీ వేసుకోవడం ఖాయం. ఐపీఎల్‌లో ఈ పేస్ ఆల్‌రౌండర్ వేలానికి వెళ్లకుండానే అమ్ముడవ్వడం ఇది మూడోసారి కానుంది. 2017లో కింగ్స్ లెవన్ పంజాబ్ నుంచి అతడిని రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ తీసుకుంది. 2023లో ఢిల్లీ క్యాపిటల్స్ వద్దనుకోవడంతో శార్దూల్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ సొంతం చేసుకుంది.

**అదృష్టం వరించగా..**

నిరుడు ఐపీఎల్ మెగా వేలంలో శార్తూల్ ఠాకూర్‌ను ఏ ఫ్రాంచైజీ కొనలేదు. దాంతో.. అతడు కౌంటీ ఛాంపియన్ షిప్‌లో ఆడాలని డిసైడయ్యాడు. కానీ, లక్నో సూపర్ జెయింట్స్ పేసర్ మొహ్సిన్ ఖాన్ గాయపడడంతో శార్దూల్‌ను అదృష్టం వరించింది. మొహ్సిన్ స్థానంలో ఈ పేసర్‌ను లక్నో రూ.2కోట్ల కనీస ధరకు తీసుకుంది. అయితే.. మెంటార్ జహీర్ ఖాన్ సూచలనతో ఆరంభంలో అదరగొట్టిన శార్దూల్ ఆ తర్వాత ఉసూరుమనిపించాడు. 10 మ్యాచుల్లో 11.02 ఎకానమీతో13 వికెట్లు తీశాడంతే. గత సీజన్‌లో అర్జున్ సైతం మూడువికెట్లకే పరిమితమయ్యాడు.

## రోహిత్ శర్మ విజయ్ హజారే ట్రోఫీలో ఆడతాడా? కీలక సమాచారం అందించిన ఎంసీఏ!



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ త్వరలో జరుగనున్నవ విజయ్ హజారే ట్రోఫీలో అందుబాటులో ఉంటాడని, ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కి సమాచారం అందించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే, మీడియా నివేదికలను ఎంసీఏకు చెందిన ఓ అధికారి తోసిపుచ్చారు. విజయ్ హజారే ట్రోఫీలో ఆడడంపై రోహిత్ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదని ఆయన జాతీయ మీడియా సంస్థకు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి చర్చలు జరగలేదన్నా రు. వాస్తవానికి, వన్డే క్రికెట్‌లో కొనసాగాలనుకుంటే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దేశీయ టోర్నీలో ఆడాలని బీసీసీఐ సూచించిందని పలు నివేదికలు తెలిపాయి. ఈ విషయంలో ఎంసీఏకు రోహిత్ సమాచారం అందించాడని పేర్కొన్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ బ్యాట్‌తో రాణించాడు. ఈ సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో ఓడిపోయినప్పటికీ.. రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. ఈ సిరీస్‌లో ఓ సెంచరీ, హాఫ్ సెంచరీ సహాయంతో మూడు మ్యాచుల్లో 202 పరుగులు చేశాడు. చివరి మ్యాచ్‌లో అజేయంగా 121 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇక త్వరలో భారత జట్టు దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతుంది. తొలి మ్యాచ్ నవంబర్ 30న రాంచీలో జరుగుతుంది. రెండు, మూడో వన్డే డిసెంబర్ 3, 6 తేదీల్లో జరుగుతాయి. దేశవాళీ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచులు డిసెంబర్ 25 నుంచి జనవరి 18 మధ్య జరుగుతుంది. ఈ టోర్నీలోని అన్ని మ్యాచులు అహ్మదాబాద్, రాజ్‌కోట్, జైపూర్, బెంగళూరులో జరుగనున్నాయి. ఈ డొమెస్టిక్ టోర్నీలో రోహిత్, కోహ్లీ ఆడతారా? లేదా? అన్నది ప్రస్తుతానికి స్పష్టత లేదు. కానీ, కొద్దిరోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## స్పోర్ట్స్

# నేపాల్ ప్రీమియర్ లీగ్ ఆడనున్న మరో భారత స్టార్ క్రికెటర్



నేపాల్ ప్రీమియర్ లీగ్‌లో మరో భారత స్టార్ క్రికెటర్ అడుగు పెట్టబోతున్నాడు. తొలుత ఈ లీగ్‌లో టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ శిఖర్ ధవన్ ఆడాడు. తాజాగా దేశవాళీ స్టార్ ప్రియాంక్ పంచల్ ఎన్‌పీఎల్ ఆడేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. త్వరలో ప్రారంభం కానున్న 2025 ఎడిషన్ కోసం పంచల్ కర్నాలి యాక్స్ ఫ్రాంచైజీతో చేతులు కలిపాడు. పంచల్ చేరికతో ఎన్‌పీఎల్‌లో విదేశీ క్రికెటర్ల సంఖ్య 5కు (శిఖర్ ధవన్, జేమ్స్ వాట్, జేమ్స్ ఓడౌడ్ (నెదర్లాండ్స్), విలియం బాసిస్టో (ఆస్ట్రేలియా)) చేరింది. గుజరాత్‌కు చెందిన 35 పంచల్‌కు దేశవాళీ సూపర్ స్టార్‌గా పేరుంది. 127 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 45.18 సగటు, 23 సెంచరీలతో 8856 పరుగులు సాధించాడు. అయినా అతనికి భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించే అవకాశం రాలేదు. భారత సెలెక్టర్ల నుంచి పిలుపు కోసం కళ్లకు ఒత్తులు పెట్టుకొని ఎదురుచూసి, ఇటీవలే రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా జరిగిన హాంగ్‌కాంగ్ సిక్సస్ టోర్నీలో పంచల్ భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. రంజీ ట్రోఫీలో పంచల్‌కు 2016-17 సీజన్ డ్రీమ్ సీజన్. ఆ సీజన్‌లో అతను ట్రిపుల్ సెంచరీ సాయంతో 1310 పరుగులు చేశాడు. కాగా, ప్రస్తుతం పంచల్ ఒప్పందం చేసుకున్న కర్నాలి యాక్స్ ఫ్రాంచైజీకే శిఖర్ ధవన్ గత నేపాల్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో ఆడాడు. యాక్స్ తరఫున మార్కీ ప్లేయర్‌గా ఎంట్రీ ఇచ్చిన ధవన్ గత సీజన్‌లో ఓ మెరుపు అర్ధ శతకం బాది ఆకట్టుకున్నాడు. ఈ సీజన్‌కు ధవన్ అందుబాటులో ఉంటాడా లేదా అన్నదానిపై స్పష్టత లేదు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.